ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 16, మార్చి 2023 16 పేజీలు



## కఠినంగా మారిన 1నిముషం నిబంధన

- పరీక్షకు దూరమైన విద్యార్థిని - మధిరలో తొలిరోజు ఇంటర్ పరీక్ష ప్రశాంతం



16లో...



ఖమ్మం జిల్లాలో 18,586 మంది విద్యార్థులకు 17,726 మంది హాజరు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 9934 మంది హాజరు, 827 మంది గైర్హాజరు

# మొదటి రోజు పరీక్ష.. ప్రశాంతం



గూగుల్ మ్యాప్ ఇంటర్ విద్యార్థి జీవితాన్ని మార్చేసింది

ఆలస్యంగా పరీక్షకు హాజరు

పరీక్ష రాయకుండానే 2లో వెనుదిరిగాడు

9,16లో...



ఇసుక, మట్టి మాఫియాపై

# చర్యలకు సిద్ధం

ట్రేడ్ యూనియన్ పేరుతో బహిరంగ దోపిడీ కథనానికి స్పందన

టీఎస్‌డీఎంసీ అనుమతి లేని ఇసుక, మట్టి వాహనాలపై కఠిన చర్యలు

భద్రాచలం పట్టణంలో రెవెన్యూ సిబ్బంది అక్రమ ఇసుక నిల్వలపై దాడులు



వార్త ఎఫెక్ట్




2లో..

భద్రాచలం, ప్రభాతవార్త :
గ్రేడ్ యూనియన్‌ల పేరుతో గృహ నిర్మాణాలకు అవసరమైన ముడి సరుకు(ఇసుక, మట్టి, మెటల్)లను అక్రమాలకు పాల్పడుతున్న మాఫియా సభ్యులపై వార్త పత్రికలో బుధవారం ప్రచురితమైన

జెడ్పీ కాంప్లెక్స్ షాపుల నిర్వహణ..

# ఆగమాగం




2లో..

ఏళ్ల తరబడి అద్దె బకాయిలు... అడిగేవారేరి.?

టెండర్లు లేకుండానే షాపుల కేటాయింపు

అద్దె వసూళ్లలో ఎవరి వాటా వారిదే

జెడ్పీ సీఈవో దృష్టి సారిస్తారా.?

కొత్తగూడెం, మార్చి 15 - ప్రభాతవార్త:
అడిగేవారు లేరని అడ్డగోలుగా వ్యవహరిస్తారు ఇక్కడ. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ప్రబుద్దులు ఉన్నంత వరకు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతోందనడానికి ఇది ఒక నిదర్శనం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జెడ్పీ కార్యాలయానికి సంబంధించిన జెడ్పీ కాంప్లెక్స్ షాపుల వ్యవహార శైలి చూస్తుంటే విస్తు పోయే నిజాలు బయటికి వస్తున్నాయి. గత కొంతకాలం క్రితం ఉమ్మడి ఖమ్మం జిల్లాగా ఉన్నప్పుడు ఏర్పడిన కొత్తగూడెం జిల్లా పరిషత్ కార్యాలయానికి సంబంధించి జెడ్పీ కాంప్లెక్స్ పరిధిలో సుమారు 30 షాపులు నిర్వహిస్తున్నారు. అయితే ఈ షాపులను దక్కించుకునే వారు ప్రభుత్వపరంగా పిలిచిన టెండర్లకు అనుగుణంగా టెండర్ వేసి దక్కించుకోవాల్సి ఉంటుంది. గతంలో ఈ తరహా వ్యవహారం చక్కగా

# గుమ్మడి నర్సయ్య బయోపిక్ సినిమాని ప్రారంభిస్తాం

కాచనపల్లి అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు

16లో...





9లో...

## ఇంటింటికీ నల్లా నీళ్ళు

ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ




9లో...

## బిజేపీ మతోన్మాద చర్యలను ప్రతిఘటిద్దాం

-పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

-మాజీ ఎంపీ మిడియం బాబురావు, మచ్చా వెంకటేశ్వర్లు

# గూగుల్ మ్యాప్ ఇంటర్ విద్యార్థి జీవితాన్ని మార్చేసింది

**- ఆలస్యంగా పరీక్షకు హాజరు**

**- పరీక్ష రాయకుండానే వెనుదిరిగాడు**

**ఖమ్మం విద్యావిభాగం, మార్చి 15 ప్రభాతవార్త:**
ఓ ఇంటర్ విద్యార్థి గూగుల్ మ్యాప్‌ను నమ్ముకుని బోల్తా పడ్డాడు. ఆ గూగుల్ మ్యాప్ ఆ విద్యార్థి జీవితాన్నే చిన్నాభిన్నం చేసింది. ఈ ఘటన ఖమ్మంలో బుధవారం చోటు చేసుకుంది. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన మొదటిరోజు వినయ్ అనే విద్యార్థి ఖమ్మం నగరంలోని ఎన్నెస్పీ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా సెంటర్‌లో ఆ విద్యార్థి పరీక్ష రాయాల్సి ఉంది. గంట ముందే పరీక్షా సెంటర్‌కు చేరుకోవాల్సిన ఆ విద్యార్థి గూగుల్ మ్యాప్‌ను నమ్ముకొని ఎన్నెస్పీ పరీక్ష సెంటర్ లోకేషన్ ఆధారంగా బయలుదేరాడు. అప్పటికే సమయం మించిపోయింది. తనకు చూపించిన లోకేషన్ మరో ప్రాంతంలో ఉండడంతో కంగారు పడి తీరా పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి 25 నిముషాలు ఆలస్యంగా వచ్చాడు. దీంతో పరీక్షా కేంద్రానికి సకాలంలో రాలేక పోవడం వలన అధికారులు ఆ విద్యార్థిని పరీక్షా హాల్లోకి అనుమతించలేదు. ఎంత ప్రాధేయపడినా ఫలితం దక్కలేదు. దీంతో చేసేదీమీ లేక ఆ విద్యార్థి వెనుతిరగాల్సి వచ్చింది. ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు గత వారం రోజులుగా విస్తృత ప్రచారం చేపట్టారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని, పరీక్షా కేంద్రానికి గంట ముందే విద్యార్థులు చేరుకోవాలని, ఉదయం 8.30 నిముషముల నుండి 9 గంటల వరకు హాల్లోకి అనుమతిస్తామని ప్రచారం చేశారు.

ఆ విద్యార్థి గతంలో 10వ తరగతి పరీక్ష రాసిన అనుభవం కూడా ఉంది. ఏడాదిపాటు విద్యనభ్యసించి పరీక్షలకు సిద్ధమై తీరా పరీక్షా కేంద్రానికి చేరుకునేందుకు గూగుల్ మ్యాప్‌ను నమ్ముకోవడం గమనార్హాం. ఒకరోజు ముందే పరీక్ష సెంటర్‌ను చూసుకోవాలని, ట్రాఫిక్ సమస్య ఏమైనా ఉందా అని, తాను వచ్చే మార్గాన్ని పరిశీలించుకోవాలని అధికార యంత్రాంగం పత్రికల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఇదిలా ఉండగా పరీక్షా హాల్లోకి సెల్‌ఫోన్ అనుమతి లేనప్పటికీ గూగుల్ మ్యాప్ ద్వారా తాను పరీక్ష రాసే సెంటర్‌కు ప్రయత్నం చేసి విఫల యత్నం కావడం విశేషం.

ఇప్పటికైనా విద్యార్థులు ఇటువంటి ఘటనలను పరిగణలోకి తీసుకుని మరల ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గూగుల్ మ్యాప్ జీవితాన్నే మార్చేస్తుందంటే ఇలాగ కూడా ఉంటుందా అని పలువురు చర్చించుకోవడం విశేషం.

# జెడ్పీ కాంప్లెక్స్ షాపుల నిర్వహణ ఆగమాగం

(మొదటి పేజీ తరువాయి..)

కొనసాగినప్పటికీ నూతనంగ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాల పునర్విభజనలో కొత్తగూడెం జిల్లాగా ఏర్పడిన నాటి నుంచి కొత్తగూడెంలోని జెడ్పీకి సంబంధించిన కాంప్లెక్స్ షాపుల వ్యవహారం అధికారులు గాలికి వదిలేసినట్లు కనపడుతుంది. జిల్లా ఏర్పడిన తర్వాత వ్యాపార సముదాయాలు పెరిగి ఆయా షాపులకు అద్దె రేట్లు రెక్కలు వచ్చాయి. జెడ్పీకి సంబంధించిన కాంప్లెక్స్ షాపులు విచ్చలవిడగా అడ్డగోలుగా ఎవరు పడితే వారు వాడుకుంటూ అద్దె చెల్లించడంలో మాత్రం ముందుకు రావడం లేదు. దీంతో జెడ్పీ కాంప్లెక్‌నసలోని ఒక్కొక్క షాపు సుమారు ఐదు సంవత్సరాలు నుంచి ఎలాంటి టెండర్ లేకుండా అధికారుల అనుమతి లేకుండా కొందరు ఈ షాపులను ధారా దత్తం చేసుకొని మరొకరి అద్దెకు ఇస్తూ జేబులు నింపుకుంటున్నారు. అదేమిటని అడిగితే కొందరు దౌర్జన్యాలకు దిగుతూ మేమింతే చేస్తాం మమ్మల్ని అడిగే వారు లేరంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఆ షాపింగ్ కాంప్లెక్స్‌లలో లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి అనేక రకాలైన వ్యాపారాలను జోరుగా కొనసాగిస్తూనే ప్రభుత్వానికి చెల్లించాల్సిన అతి తక్కువ అద్దె చెల్లించకుండా ఎగనామం పెడుతున్నారు. దీంతో జెడ్పీ కార్యాలయానికి రావాల్సిన ఆదాయం కూడా కొందరి ప్రబుద్దుల జేబులోకి వెళ్తున్న అధికారులు కిమ్మనకుండా ఉండటం వెనుక పలు అనుమానాలు కలగక మానవు. అనుమతులు లేకుండానే షాపుల కేటాయింపు కొత్తగూడెంలోని జిల్లా పరిషత్ కార్యాలయానికి సంబంధించిన బాబుక్యాంప్ సమీపంలోని జెడ్పీ కాంప్లెక్స్‌లో షాపులు అధికారుల అనుమతులు లేకుండానే కొందరు అక్రమంగా వ్యాపారాలు నిర్వహించడమే కాకుండా మరొక అడుగు ముందుకు వేసి ఆ షాపులను సైతం మరొకరికి అద్దెకు ఇచ్చి ఆ డబ్బులను దర్జాగా తీసుకెళ్తుండటం విశేషం. గతంలో కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రభుత్వం కొన్ని షాపులను సీజ్ చేసి తాళాలు వేసినప్పటికీ ఆ తాళాలను సైతం పగులగొట్టి ఎలాంటి టెండర్లు పిలవకుండా ఉన్నతాధికారులు ఆదేశాలు లేకుండా కొందరికి అద్దెకు ఇవ్వడం చూస్తుంటే ఆ షాపులకు సంబంధించిన ద్దె డబ్బులు అన్ని అడ్డదారిలో కొందరి జేబుల్లోకి వెళ్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్తగూడెం జిల్లా కేంద్రం కావడంతో రోడ్డుకు సమీపంలో ఉన్న షాపులు కిరాయికి దొరకాలంటే ముందస్తుగా అడ్వాన్‌నసే రూపంలో రూ.5 లక్షలు చెల్లించడమే కాకుండా నెలకు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు చెల్లించాల్సి ఉంటుంది. కొత్తగూడెం జెడ్పీకి సంబంధించిన షాపులను టెండర్ ద్వారా దక్కించు కుంటే అతి తక్కువ అద్దె రూపంలో చెల్లించాల్సి ఉంది. అయినప్పటికీ జెడ్పీ కాంప్లెక్స్ షాపులు కొందరు ప్రబుద్దులు అక్రమంగా దక్కించుకొని టెండర్ గిండర్ జాంతా నై అద్దె చెల్లించం హా.. హా.. హా... అంటూ ఓ ప్రబుద్దుడు తిరగి జవాబు ఇవ్వడం వెనుక జడ్పీ చైర్మన్ అండదండలు పుష్కలంగా ఉన్నాయంటూ, సీఈవో అనుమతులా... తెలియాదు కానీ జెడ్పీ కాంప్లెక్స్ షాపులకు అధికారులు అధికారికంగా టెండర్లు నిర్వహించరు. అద్దె వసూళ్ల విషయంలో పట్టించుకోరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**– షాపుల కేటాయింపు మాకు తెలియదు : జెడ్పీ సీఈవో విద్యాలత**

షాపుల కేటాయింపు మాకు తెలియదు. మేము అద్దె వసూలు చేయడం లేదు షాపుల స్వాధీనానికి జెడ్పీ చైర్మన్‌కు లేఖ రాశం. అయినా స్పందించం లేదు. గడిచిన మూడు నెలల క్రితమే లేశను రాశామని, అనుమతులు రాగానే షాపులు స్వాధీనం చేసుకొని టెండర్లు నిర్వహిస్తాం.

# దివ్యాంగులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

## దివ్యాంగులకు ప్రత్యేక కమ్యూనిటి హాల్

## జిల్లాలో 7500 మందికి దివ్యాంగుల పెన్షన్ పంపిణీ

## 30 లక్షలతో సహాయ పరికరాల పంపిణీ

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**
దివ్యాంగులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం అంబేద్కర్ స్టేడియంలోని సింగరేణి మినీ పంక్షన్‌హాల్‌లో ఈసిఐఎల్‌చ ఏఎల్ఐఎంకో సిఎస్ఆర్ నిధులతో 536 మంది దివ్యాంగులకు సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమంను జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రాతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ఎంఎల్ఏ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ దివ్యాంగులకు సహాయ పరికరాలు, ప్రభుత్వ హెల్త్ సెంటర్‌లకు డెలివరీ టేబుల్ బెడ్స్, మెడికల్ పరికరాలు అందించుటకు ముందుకు వచ్చి సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేసేందుకు ముందుకు వచ్చిన ఆయా సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోనే అత్యధికంగా పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మాత్రమే అని, సీఎం కేసిఆర్ నాయకత్వంలో ఇది సాధ్యమవుతుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా దివ్యాంగులకు ప్రతి నెల 3016 పెన్షన్ అందిస్తుందని, మన జిల్లాలో 7500 మందికి ఆసరా పెన్షన్‌లు అందుతున్నాయన్నారు. ప్రతి సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు ప్రత్యేక కోటా కేటాయిస్తుందని, మన జిల్లాలో తొలిసారిగా దివ్యాంగులకు సంక్షేమ భవనం నిర్మించటం జరిగిందని అన్నారు. పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో దివ్యాంగులకు సైతం కేటాయింపు చేస్తామని ప్రకటించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల కోసం వాహనాలు అందజేస్తున్నామని, రాష్ట్రంలో రెండవ విడత దళిత బందు అమలుకు చర్యలు తీసుకుంటున్నామని, దళిత వర్గంలో దివ్యాంగులను గుర్తించి వారికి ప్రాధాన్యత కల్పిస్తామని వెల్లడించారు. దివ్యాంగులకు జిల్లాలో ఆసరా పెన్షన్‌ల కోసం సదరం సర్టిఫికెట్ ఇబ్బంది ఎదురైన సందర్భంలో ప్రత్యేక చర్యలు తీసుకుని పరిష్కరించటం జరిగిందని కలెక్టర్ భవేశ్‌మిశ్రా వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు ట్రైసైకిల్స్, పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఈసిఐఎల్ ప్రతినిధులు వేణుబాబు, భవాని శంకర్, షాకిర్ అల్లం, రాజేష్, సీపీఓ సామ్యూల్, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి శైలజ, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీరాం, ప్యాక్స్ చైర్మన్ మేకల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక, మట్టి మాఫియాపై చర్యలకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

కథనానికి స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ బుధవారం కొరడా జులిపించారు. గ్రేడ్ యూనియన్‌ల పేరుతో భద్రాచలంలో ఉన్న ట్రాక్టర్‌ల య జమానులు, డ్రైవర్‌లు ఒక సిండికేట్‌గా ఏర్పడి గృహ నిర్మాణాల కొరకు ఇసుక, మట్టి, మెటల్ వంటి ముడి సరుకులను తెచ్చుకుంటున్న గృహనిర్మాణ దారులను భయభ్రాంతులకు గురి చేసి తమ సిండికేట్ ద్వారానే మెటీరియల్ కొనాలని, మీరు స్వయంగా మెటీరియల్ తీసుకువస్తే వాటిని తాము ఏర్పరుచుకున్న స్టాక్ యార్డ్‌కు తరలిస్తున్నామని బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై తహసిల్దార్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఉదయం నుండి భద్రాచలంలో ఈ సిండికేట్ వ్యవస్థ ఏర్పాటు చేసిన స్టాక్ పాయింట్‌లు అయిన చర్ల రోడ్డు లోని ఎల్ఐసీ ఆఫీసు వెనుక ప్రాంతం, ఇండస్ట్రీరియల్ ఏరియాలలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ 2 నర్సింహారావు, సరోజిని వృద్ధాశ్రమం సమీపం, సెయింటెన్స్ పాఠశాల ప్రాంతాలలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ 1 బిక్కులాల్‌నాయక్‌లు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక చోట్ల నిల్వ ఉంచిన ఇసుక స్టాక్‌లను పరిశీలించి నోటీసులు జారీ చేశారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ సిండికేట్‌గా ఏర్పడిన ట్రాక్టర్ యజమానులను, డ్రైవర్‌లను నేరుగా తహసిల్దార్ కార్యాలయానికి పిలిపించి పట్టణంలో ఎక్కడ స్టాక్ పాయింట్‌లు పెట్టి ఇసుక, మట్టి నిల్వ ఉంచినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటానని, అదేవిధంగా గృహ నిర్మాణ యజమానుల నుండి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. టీఎస్‌డీఎంసీ వారి అనుమతి పత్రాలు లేకుండా రోడ్డుపై మట్టితో కానీ, ఇసుకతో కానీ ఎటువంటి ట్రాక్టర్ కనిపించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఇకపై ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడమని లిఖితపూర్వకంగా సిండికేట్ వ్యాపారుల నండి వ్రాతపత్రములలో వ్రాయించారు. ఈ సందర్భంగా అక్రమ ఇసుక, మట్టి వ్యాపారుల నుండి ఎటువంటి ఇబ్బందులు కలిగిన, అక్రమ వ్యాపారానికి పాల్పడినట్లు తెలిసిన, తహసిల్దార్ భద్రాచలంకు తెలియజేయాల్సిందిగా పత్రికా ప్రకటన విడుదల చేశారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, మార్చి15, ప్రభాతవార్త:**



వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో త్రాగునీటి సరఫరాపై మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్ లతో కలసి సమ్మర్ యాక్షన్‌ప్లాన్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా అధికారులు ప్రణాళికబద్ధంగా కృషిచేయాలని, ప్రత్యమ్నాయపద్ధతుల ద్వారా త్రాగునీరు అందించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొదించుకోవాలన్నారు. మున్సిపాలిటిలో పెరిగిన మంచినీటి కనెక్షన్‌లు, వేసవిలో ఉష్ణోగ్రత వంటివి దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు వృదాకాకుండా పర్యవేక్షించాలని అదేవిధంగా చౌర్యం కాకుండా ఎన్ఫోర్స్‌మెంట్ చేపట్టాలన్నారు. ప్రతి 15రోజులకు ఒకసారి బావులు, బోరుల నుండి సరఫరా చేసే నీటిని పరిక్షించాలన్నారు. మున్సిపల్ అధికారులు వార్డుల వారిగా పర్యటించి సమస్యలు, ఇబ్బందులు గుర్తించాలన్నారు. వాటిని పరిష్కరించేదిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, మిషన్‌భగీరథ గ్రెడ్ ఇంజనీర్ సురేందర్, పబ్లిక్‌హెల్త్ ఇంజనీర్ రంజిత్‌కుమార్, విద్యుత్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఆసుపత్రిపైసమీక్ష:**
అనంతరం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని అందంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. ముందుగా ఆసుపత్రి డ్రైనేజీని సరిచేయించాలని, మురుగునీరు ఎక్కడ నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిభవనానికి రంగులు వేయించాలని, ఆవరణ మద్యలో ఫౌంటెన్ నిర్మించేందుకు అర్కిటెక్చర్‌తో డిజైన్ తీసుకోవాలన్నారు. హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని, జన ఔషది తరలించి జనరిక్ స్టోర్‌లను కూడా ల్యాబ్‌లవైపు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకుడు వెంకట్రాములు, డిప్యూటి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# బిసి, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కాన్షీరామ్ జయంతి

ఖమ్మం, మార్చి 15 (ప్రభాతవార్త):



బహుజన వర్గాలకు అధ్యుడైన కాన్షీరామ్‌కు 89వ జయంతిని బుధవారం ఇక్కడ బిసి, ఎస్‌సి, ఎస్‌టి. మైనార్టీ వర్గాల ప్రజాసంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో నిర్వహించారు. సంఘం జిల్లా ఛైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కాన్షీరామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ కె.వి.కృష్ణారావు మాట్లాడుతూ అంబేద్కర్ సిద్ధాంతాన్ని తూ.చా తప్పకుండా ఆచరించి అమలు చేసి విజయం సాధించిన ఏకైక వ్యక్తి కాన్షీరామ్ అన్నారు. కాన్షీరామ్ అప్పట్లో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సైకిల్ యాత్ర చేసి మహాత్మాజ్యోతిరావుపూలె, పెరియార్ రామస్వామి, నారాయణ గురు, ఛత్రపతి,సాహు మహారాజ్‌ల చరిత్రను బహుజన సమాజానికి అంద చేసిన మహనేత కాన్షీరామ్ అని కొనియాడారు. ఓట్లు మావి, సీట్లూ మావే అని నినదించిన దీశాల కాన్షీరామ్ అన్నారు.1990లో మూడు డిమాండ్లతో అప్పటి ఎన్‌డిఏ ప్రభుత్వాన్ని గడగడలాడించి డిమాండ్లు సాధించిన వ్యక్తి కాన్షీరామ్ అన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వాలి, మండల కమిటీ సిఫారసులను అమలు చేయాలని లేదంటే ఆ కుర్చీని ఖాళీ చేయాలి, దేశంలోని వివిధ వర్గాల పట్ల మతవిద్వేషాలను ప్రేరేపించే విధంగా సాగుతున్న అద్వానీ రథయాత్రను నిలిపివేయడం వంటి డిమాండ్లను సాధించారన్నారు. బహుజన ఉద్యోగులందరిని ఏకం చేసి వారి ద్వారానే పార్టీని నడిపించి ఉత్తరప్రదేశ్‌లో అధికారంలోకి తీసుకొచ్చి అనేక మంది ఆశావాదులకు దిక్సూచి అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కో కన్వీనర్లు భాదావత్ భద్రునాయక్, షేక్ అబ్దుల్ రహమాన్, పెరుగు వెంకటరమణ, నజీమ, సంజీవరావు, షేక్ మస్తాన్, దొడ్డా శ్రీనివాస్‌రెడ్డి, దాసరి శ్రీను, అఖల్, సోమరాజు, ఉపేంద్ర నాయక్, రమ్య, బాసటి హనుమంతరావు, పల్లపు సోమరాజ్, చంద్రశ్రీ, శంకర్, గాదరి బాబు,జింగిపల్లి రవి, నాగగోపాల్, చింతపల్లి వెంకటేశ్వర్లు నాగలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

# ఎంపీ నామా జన్మదిన వేడుకలు

కల్లూరు, మార్చి 15, (ప్రభాతవార్త



కల్లూరు డివిజన్ కేంద్రంలోని రైతు వేదిక వద్ద బుధవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, పార్లమెంటరి పక్షనేత నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, ఎఎంసి వైస్ ఛైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, జట్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, కప్సి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, నాయకులు మేకల కృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉబ్బన వెంకటరత్నం, రైతు సంఘం మండల అధ్యక్షులు కర్నాటి జయబాబురెడ్డి, సర్పంచ్‌లు రావి సూర్యనారాయణ, గంగవరపు శ్రీనివాసరావు, శీలం సత్యనారాయణరెడ్డి, పుచ్చకాయల సత్తిరెడ్డి, వల్లభనేని శ్రీనివాసరావు, పుసునూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు, మార్చి 15, (ప్రభాతవార్త

కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో జరిగిన చింతలపాటి వారి వివాహవేడుకలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని నూతన వధూవరులు గణేష్-కృష్ణవేణిలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. చెన్నూరు గ్రామంలో ఇటీవల మృతిచెందిన బోగనబోయిన నాగేశ్వరరావు, బోగనబోయిన నాగరత్నం, కంచపోగు బూదెమ్మ, కంచపోగు మాణిక్యంలు ఇటీవల మృతిచెందగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆయా కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపాల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, చింతలపాటి చెన్నారావు, బీఆర్ఎస్ మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, ఎంపిటిసి జినుగు శ్రీనివాసరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, జాల అప్పారావు, కందుల రామోజి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంతో కూడిన ఉత్పత్తిని సాధించండి: సింగరేణి జీఎం

సత్తుపల్లి,మార్చి 15, (ప్రభాతవార్త):

సత్తుపల్లి జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీలలో నిర్దేశించినటువంటి బొగ్గును రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సంబంధిత అధికారులను కొత్తగూడెం ఏరియా సింగరేణి జీఎం జక్కం రమేష్ సూచించారు.బుధవారం జీఎం క్యాంపు కార్యాలయంలో పై ఓసీలకు నిర్దేశించిన టార్గెట్ పక్షం రోజులు ఉన్న దృష్ట్యా రక్షణతో కూడిన ఉత్పత్తిని తీసే విధంగా చర్యలు తీసుకోవాలని జీఎం అధికారులకు సూచించారు. అవసరమైతే యంత్ర పరికరాల కొనుగోలుకు వెనుకాడే ప్రసక్తే లేదన్నారు. జేవీఆర్ ఓసీ రోజువారి ఉత్పత్తి లక్ష్యం 40 వేల టన్నులు. అదే విధంగా కిష్టారం ఓసీ 10 వేల టన్నుల ఉత్పత్తి తీయాలని, సీఎస్‌పీ నుంచి రోజుకు 10 రేకుల రవాణా జరగాలని జీఎం రమేష్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రఘురామ్‌రెడ్డి (ఇ అండ్ ఎం), జేవీఆర్ మరియు కిష్టారం ఓసీ పీవోలు ఎస్. వెంకటాచారి, ఎంవి. నర్సింహారావు, ప్రాజెక్టు ఇంజనీర్లు లక్ష్మణమూర్తి, రమణారావు, ఏఎస్ఓలు కోటిరెడ్డి,బంగారు శ్రీనివాస్, మేనేజర్లు నర్సింహారావు, మధన్ మోహన్,క్వాలిటి అధికారులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు నాగభూషణం మృతి

కల్లూరు, మార్చి 15, (ప్రభాతవార్త



కల్లూరు పట్టణానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి, విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల నాయకులు బుద్దాల నాగభూషణం (80) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాగభూషణం పార్ధీవదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, నాయకులు ఏనుగుల అంజి, రామవరపు ప్రసాద్, పాలడుగు శంకర్‌రావు, పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం



కల్లూరు, మార్చి 15, (ప్రభాతవార్త

కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 344 మందికి గాను 16 మంది గైర్హాజరు అయినట్లు ముఖ్య పర్యవేక్షణ అధికారి అతహర్ అలీ తెలిపారు. రెండవ సంవత్సరం పరీక్షలు నేటి నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. పకట్బందీగా ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలకు ప్రశాంతంగా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య కొనసాగుతాయని పేర్కొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నేలకొండపల్లిలో పట్టపగలే చోరీ

నేలకొండపల్లి, మార్చి 15 (ప్రభాతవార్త):



నేలకొండపల్లి గ్రామంలోని విద్యుత్‌శాఖ సబ్ ఇంజనీర్‌గా పని చేస్తున్న ఉషారాణి ఇంటిలో బుధవారం పట్టపగలే చోరీ జరిగింది. ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళ్ళాలు పగులగొట్టి లోపలికి జొరబడి బీరువాలో ఉన్న ఐదు తులాల బంగారం నగలు, కొంత నగదు దోచుకుపోయారు. దొంగలు ఇల్లంతా వెతకటంతో ఇంట్లో వస్తువులు అన్నీ చిందర వందరగా పడిపోయాయి. విషయం తెలుసుకున్న భాదితురాలు ఉషారాణి నేలకొండపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసారు. అలాగే, నేలకొండపల్లి గ్రామం నందు బుధవారం ఒక అగంతకుడు మాయమాటలతో ఒక వ్యక్తిని బురిడీ కొట్టించి సెల్‌ఫోన్‌తో ఉడాయించాడు. అంతేకాక, రాయగూడెం గ్రామం నందు బుధవారం ఇంటికి తాళ్ళం వేసి పొలం పనులకు వెళ్ళిన ఒకరి ఇంట్లో గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళ్ళాలు పగులగొట్టి లోనికి జొరబడి రూ.50వేలు నగదు ఎత్తుకెళ్ళినట్లు గ్రామస్తులు తెలిపారు.

# వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



వైరా, మార్చి15,(ప్రభాతవార్త):

వైరా మండలం గొల్లపూడి అజరయ్య చర్చీ, వృద్దాశ్రమం నందు ప్రతి సంవత్సరం లాగానే వైరా మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం ఎంపి లోక్‌సభ నేత నామా నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగిందని, ప్రార్ధనలు కూడా జరిగాయని అన్నారు. మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో మరెన్నో పదవులు పొంది ఖమ్మం జిల్లాకి ఇంకా సేవలు అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి బీఆర్ఎస్ పార్టీ నాయకులు వీసం శ్రీనివాసరావు, వైరా మండల బీఆర్ఎస్ పార్టీ ముస్లీం మైనార్టీ అధ్యక్షులు షేక్ సైదా, పులిగుట్ట లక్ష్మీనర్సింహాస్వామి దేవస్థానం మెంబర్‌లు మద్దిరాల నర్సింహారావు, గుగ్గిళ్ళ రాధాకృష్ణ, బత్తినేని లక్ష్మయ్య, కర్నాటి శరత్, సవ్వల లక్ష్మయ్య, బంకా ఆంధ్రయ్య, షేక్ సుభాని, వైరా మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సింగవరపు నరేష్, వీసం గిరిబాబు, వైరా మండల బీఆర్ఎస్ పార్టీ కార్మిక సంఘం అధ్యక్షులు గంగదేవుల నరేష్, వీసం మురారి, చాపలమడుగు సన్నీ, షేక్ మాబుస, షేక్ ఆదాం, శాఖమూడి కృష్ణ, గుడిద నర్సింహారావు పాల్గొన్నారు.

# రైతులకు వెంటనే రుణమాఫీలు చేయాలి : సంభాని

పెనుబల్లి రూరల్, మార్చి 15, (ప్రభాతవార్త):



రైతులకు వెంటనే రుణ మాఫీలు చేయాలని హాత్ సే హాత్ జోడో యాత్రలోలో వీ సీ నీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా పెనుబల్లి మండలంలోని చౌడవరం, ఎర్ర బంజర గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ. 2 లక్షలు రుణ మాఫీ చేస్తామని, పోడు రైతులకు పట్టాలిస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, ప్రజలకు ఇచ్చిన ఏ హామీ నెరవేర్చలేదని సంభాని అన్నారు. అనంతరం ఎర్ర బంజరలోని కోదండ రామాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెలికాని రాజబాబు, రామిశెట్టి మనోహర్‌నాయుడు, మేకతొట్టి కాంతయ్య,బెల్లం కొండ సీతారాములు, ఈడ కమలాకర్, గద్దె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మల్లుభట్టి పాదయాత్రను జయప్రదం చేయండి

*సుజాతనగర్, మార్చి 15 - ప్రభాతవార్త:*



సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు పిలుపునిచ్చారు. హాత్ సే హాత్ జోడో యాత్రను కొనసాగింపుగా ఆదిలాబాద్ జిల్లా బోద్ నుంచి రేపు యాత్ర ప్రారంభిస్తారని భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని ఆయన పాదయాత్రను జయప్రదం చేయాలని అన్నారు. కాగా మండుటెండలను సైతం లెక్క చేయకుండా మల్లు భట్టి విక్రమార్క 91 రోజుల ఆటు దాదాపు 1365 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర చేస్తున్నారని అన్నారు. బోథ్ నియోజకవర్గంలోని హుత్నూరు మండలం పిప్పిరి గ్రామంలో రేపు సాయంత్రం 4 గంటలకు మల్లు భట్టి విక్రమార్క పాదయాద్ర ప్రారంభమై ఆదిలాబాద్ జిల్లా నుంచి ఖమ్మం వరకు కొనసాగే ఈ యాత్ర మొత్తం 39 నియోజకవర్గాల మీదుగా కొనసాగుతుందన్నారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో చింతలపూడి రాజశేఖర్, మడపల్లి శ్రీనివాసులు, బాలు, భద్రరావులు పాల్గొన్నారు.

## గౌతంపూర్‌లో మహిళా దినోత్సవం

*చుంచుపల్లి, మార్చి 15 - ప్రభాతవార్త:*



మండలంలోని గౌతంపూర్ పంచాయతీ కార్యాలయంలో మండల ప్రగతి సమాఖ్య గ్రామ సమితి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ వేడుకలకు టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు పాల్గొని మహిళలను సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. మహిళలను గౌరవించడం మనందరి బాధ్యత అని అన్నారు. మడిపల్లి శ్రీనివాసులు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

**- మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**

*జూలూరుపాడు మార్చి 15 - ప్రభాతవార్త:*

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మండల కార్యదర్శి జెమ్మి యశ్వంత్ అధ్యక్షతనజరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో అన్ని రకాల పోటీ పరీక్షలు నిర్వహించే టీఎస్ పీఎస్సీ సర్వర్లు హ్యాక్ చేసి ప్రశ్నాపత్రాలు లీక్ చేయడం ద్వారా తెలంగాణ నిరుద్యోగ సమాజం తమ భవితవ్యంపై విస్తుపోతున్నారని, చదివినా ఉద్యోగాలు రావన్నా అభద్రతా భావం ఏర్పడుతుందని అన్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పాపకొల్లు హైస్కూల్ టీచర్ సస్పెండ్

*జూలూరుపాడు మార్చి 15 - ప్రభాతవార్త:*

జూలూరుపాడు మండలం పాపకొల్లు ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రామారావును సస్పెండ్ చేస్తూ డీఈవో కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ మేరకు జూలూరుపాడు ఎంఈవో మీడియాకు వివరించారు.

# సీపీఆర్ఎంఎస్‌పై అన్ని ఏరియాల అధికారులతో సమీక్ష

*కొత్తగూడెం, మార్చి 15 - ప్రభాతవార్త:*




సీపీఆర్ఎంఎస్‌పై అన్ని ఏరియాల పర్సనల్ విభాగాల అధికారులతో జీఎం పర్సనల్ బసవయ్య సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 31వ తేదీ వరకు 10వ వేజ్ బోర్డులో పదవీ విరమణ పొంది పాక్షికంగా లేదా పూర్తిగా జీతం, లీవ్ ఏఎన్‌క్యాష్, వేజ్‌బోర్డు ఏరియర్స్ తదితర వాటి గురించి వివరించారు. సీపీఆర్ఎంఎస్ సవరణ పథకంలో రూ.40 వేలు సభ్యత్వ రుసుం చెల్లించి చేరితే విశ్రాంతి ఉద్యోగి, ఆయన సతీమణికి కంపెనీతో ఒప్పందం ఉన్న కార్పోరేట్ ఆస్పత్రుల్లో రూ.8 లక్షల వరకు నగదు రహిత ఆరోగ్య సేవలు పొందవచ్చని న్నారు. ఈ మధ్య విడుదలైన సీపీఆర్ఎంఎస్ సర్క్యులర్ ప్రకారం పాక్షికంగా చెల్లించిన 10వ వేజ్ బోర్డు విశ్రాంత ఉద్యోగులందరికీ వీలుందని అన్నారు. దీనికి సంబంధించిన అప్లికేషన్ ఫేస్ 8 ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డీజీఎం పర్సనల్‌లు కే.శ్రీనివాసరావు, జీవీ కిరణ్‌కుమార్, ఏజీఎం మురళీధర్‌రావు, పీఎంలు వైవీఎల్ వరప్రసాద్, ముకుంద సత్యనారాయణ, సీనియర్ పీవోలు శివకుమార్, ప్రవీణ్‌కుమార్, ఏవో రామారావులు పాల్గొన్నారు.

## నిమ్మల రాజును పరామర్శించిన టీబీజీకేఎస్

*కొత్తగూడెం, మార్చి 15 - ప్రభాతవార్త:*



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన టీబీజీకేఎస్ నాయకుడు నిమ్మల రాజేశ్వరరావును టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లో ఉన్న గ్లోబల్ అవేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించారు. ఆయన వెంట గౌస్, కనుకుంట్ల శ్రీనివాస్, కాడి సతీష్, 14 నంబర్ సతీష్, సత్యనారాయణ, మల్లేష్, నాగేశ్వరరావు, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి కవితల పోటీలు

*పాల్వంచ, మార్చి 15 - ప్రభాతవార్త:*

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పాల్వంచ కళాపరిషత్, ఉగాది ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి కవితల పోటీకి కవులకు ఆహ్వానం అందించినట్లు పాల్వంచ కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు తెలిపారు. ఉచిత పథకాలు అనే అంశంపై కవులు తమ కలాలను కదిలించి వచన కవితులగా మలచి వాటిని ఈ నెల 21వ తేదీ నాటికి వాట్సాప్ నంబర్ 9849890322, 9493335150 నంబర్‌కు పంపించాలని చెప్పారు. కవిత 25 పంక్తులు మించకూడదని, వేరే అంశాలపై రాయరాదని, వివాదాంశాలను ప్రస్తావించకూడదని సూచించారు.

## ఉపాధి హామీ ఎఫ్ఏలకు సిమ్‌కార్డులు పంపిణీ

*పాల్వంచ, మార్చి 15 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... పంచాయతీల్లో ఎక్కువ సంఖ్యలో కూలీలకు పనులు కల్పించాలని, 257 రూపాయలు వచ్చే విధంగా పనులు చేయించాలని సూచించారు. అనంతరం క్షేత్ర సహాయకులకు సిమ్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పోరండ్ల రంగా, ఈసీ పుల్లయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



## వినియోగదారుల సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల దినోత్సవం

*కొత్తగూడెం టౌన్, మార్చి 15 - ప్రభాతవార్త:*




వినియోగదారుల సంక్షేమ విభాగం ఐక్య తల్లిదండ్రుల సంఘం జిల్లా ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని విద్యానగర్ కాలనీలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్ పుదరి శ్యాంకుమార్, విశిష్ట అతిథిగా ఐక్య తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రత్నాకర్, ఆత్మీయ అతిథి హాతీరాం పవార్, ప్రముఖ సీనియర్ న్యాయవాది గోపీకృష్ణ, న్యాయవాది ఆర్తీ మక్కడ్, వసంత్, మోతె కృష్ణ, వాసంతిలు పాల్గొన్నారు.

## బార్ ఎన్నికలకు శ్రీకారం

*కొత్తగూడెం లీగల్, మార్చి 15 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం బార్ ఎన్నికలకు శ్రీకారం చుట్టినట్లు ప్రధాన ఎన్నికల అధికారి పలివెల సాంబశివరావు అన్నారు. 2023-24 సంవత్సరానికి గాను ప్రధాన ఎన్నికల అధికారిగా పలివెల సాంబశివరావు, అసిస్టెంట్ ఎన్నికల అధికారులుగా మెండు రాజమల్లు, జీకే అన్నపూర్ణ, పాల రాజశేఖర్‌లను బుధవారం నియమించారు. నేడు, రేపు నామినేషన్ల స్వీకరణ, నూతన కార్యవర్గం ఏర్పడే వరకు ప్రస్తుత కార్యవర్గం కొనసాగుతుందన్నారు.

## సోమన్న హుండీ ఆదాయం రూ.20.83లక్షలు

*పాలకుర్తి, మార్చి15 ప్రభాతవార్త :*



పాలకుర్తిలోని ప్రముక ప్రముఖ్య క్షేత్రమైన శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆదాయం రూ.20.83లక్షలు సమకూరినట్లు ఆలయ ఈవో రజనికుమారి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని కళ్యాణ మండపంలో 113రోజుల హుండీని లెక్కించినట్లు ఆమె తెలిపారు. హుండీ ద్వారా 20లక్షల 83వేల 350 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆమె తెలిపారు. మన దేశంలోనే కాకుండా ఇతర దేశాల నుంచి భక్తులు కానుకలు సమర్పించినట్లు ఆమె తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు, సిబ్బంది, ఆలయ అర్చకులు, పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల కేటాయింపులో వివక్ష

## -మున్సిపల్ కార్యాలయం ఎదుట కౌన్సిలర్ బైఠాయింపు

మధిరటౌన్,మార్చి15(ప్రభాతవార్త

మధిర మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధిపనులకు సంబందించి తమపట్ల నిర్లక్ష్యవైఖరిని అనుసరిస్తున్నారని, తనను పిలువకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆవేదన చెందిన 21వవార్డు కౌన్సిలర్ యర్రగుంటలక్ష్మి బుధవారం కార్యాలయం ఎదుట భైఠాయించి నిరసన తెలిపింది. అధికార బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన లక్ష్మి కొంతకాలం క్రితం తనకు జరుగుతున్న అన్యాయంపై నిరసన గళాన్ని వినిపించి, ఆతరువాత పార్టీకి రాజీనామా చేసింది. అయితే అప్పుడు కూడా ఇదే పరిస్థితి



ఉందని, ఇప్పుడుకూడా తన వార్డుకు అన్యాయం చేసే విధంగా అభివృద్ధికోసం సిఎం కెసిఆర్ విడుదల చేసిన రూ.30కోట్ల నిధులతో చేపట్టే పనులను తన వార్డును ప్రతిపాదనల్లోకి తీసుకోకపోవడం, తనను సంప్రదించకపోవడం జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేసారు. మున్సిపల్ కౌన్సిలర్గా తన ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలని, ప్రజాప్రతినిధిగా తనకు గుర్తింపునివ్వాలని కోరుతున్నట్లు లక్ష్మి తెలిపారు. మున్సిపాలిటీకి సంబందం లేని నాయకుని ఆధిపత్యంలో అతని అనుచరులుగా ఉన్న కొంతమంది కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేసే విధంగా పనులు జరుగుతున్నాయని ఆక్షేపించారు. అయితే సభ్యురాలు బైఠాయించిన విషయమై స్పందించిన కమీషనర్ అంబటిరమాదేవి మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ది పనులను చేపట్టడం జరుగుతుందని, ప్రతి కౌన్సిలర్కు సముచిత గౌరవాన్ని కల్పిస్తామని హామీ ఇవ్వడంతో లక్ష్మి నిరసనను విరమించారు.

# మధిర 'బార్' ఎన్నిక ఏకగ్రీవం



## -అధ్యక్షునిగా 'బోజెడ్ల' కార్యదర్శిగా'చావలి'

మధిర,మార్చి15(ప్రభాతవార్త

మధిర బార్ ఆసోసియేషన్ ఎన్నిక ప్రక్రియ ఏకగ్రీవంగా ముగిసింది. గతేడాది అధ్యక్షుడిగా ఎన్నికకాబడిన బోజెడ్లపుల్లారావును తిరిగి ఈఏడాది కూడా కొనసాగేలా సమిష్టి నిర్ణయం మేరకు నూతన కమిటిని ఎన్నికల అధికారి సీనియర్ న్యాయవాది వాసిరెడ్డివెంకటేశ్వరరావు బుధవారం ప్రకటించారు. ఈమేరకు అధ్యక్షునిగా బోజెడ్లపుల్లారావు, ప్రధానకార్యదర్శిగా చావలిరామరాజు, ఉపాధ్యక్షునిగా నెల్లూరురవి, సంయుక్త కార్యదర్శిగా పుట్టాశ్రీనివాసరావు, కోశాధికారిగా కాకాని విజయ్కుమార్లు బాద్యతలను చేపట్టనున్నారు. నూతనంగా ఎన్నికైన బార్ కమిటీని మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్జడ్జి డి.ధీరజ్కుమార్, అదనపు జడ్జి టి.కార్తికరెడ్డిలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ గౌరవకోర్టుతో న్యాయవాదుల మద్య సమన్వయం కొనసాగాలని, సమస్యల పరిష్కారంతో పాటు కక్షిదారులకు సత్వరన్యాయం జరిగే విధంగా ముందుకుసాగాలని సూచించారు. అలాగే మధిర కోర్టు నూతన భవనానికి సంబందించి నిర్మాణం పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తయ్యేలా చొరవచూపడంతో బార్ పాత్ర కీలకంగా ఉండాలని వారు కోరారు.

'బార్'కు రాజకీయ సెగ : మధిర బార్ఆసోసియేషన్కు ఎన్నిక ప్రక్రియకు సంబందించి నోటిఫికేషన్కు ముందునుండే సామాజికనేపధ్యంతో పాటు రాజకీయ ఆధిపత్యాన్ని సాధించేలా సీనియర్ న్యాయవాదులు లాబీయింగ్ చేసినట్లు విమర్శలు వెలువెత్తాయి. సీనియర్ న్యాయవాదిగా ఉన్న చావలి రామరాజు అధ్యక్షపదవికి నామినేషన్ వేయడానికి సిద్దపడడం, తనకు ఏకగ్రీవంగా అవకాశాన్ని కల్పించాలని కోరిన క్రమంలో గులాబీ వైరి 'రాజకీయ' ప్రభావం ఈయన అభ్యర్థిత్వానికి అడ్డుగా మారిందని సమాచారం.

# ఘనంగా 'ఎంపి నామా' జన్మదిన వేడుకలు



మధిర,మార్చి15(ప్రభాతవార్త

ఖమ్మం ఎంపి లోక్సభలో బిఆర్ఎస్పక్ష నాయకుడు నామానాగేశ్వరరావు జన్మదిన వేడుకలను బుధవారం ఆపార్టీ సోషల్మీడియా ఇంఛార్జ్ తాళ్ళూరి హరీష్,యూత్ అధ్యక్షుడు అబ్బూరిరామన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా, పార్టీ మండల,పట్టణ బాద్యులు,ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. తొలుత పట్టణంలోని వసంతమ్మ సేవాసదనంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్కు కట్చేసి 'గిఫ్ట్ఎస్మైల్' కింద ఇరువురు నిరుపేద విద్యార్థులకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందచేసారు. అనంతరం సదనంలోని దివ్యాంగ విద్యార్థులకు, మరో స్వచ్ఛందసంస్థ వృద్దాశ్రమంలో వృద్దులకు, ఆత్కూరులో ఆంజనేయ స్వామిటెంపుల్లో అన్నవితరణను చేపట్టారు. పట్టణంలోని వినాయకుని గుడి వద్ద పట్టణ అధ్యక్షుడు కనుమూరివెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నవితరణను చేసారు. ఖమ్మంజిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధిగా నామానాగేశ్వరరావు పాత్ర అనిర్వచనీయమైనదన్నారు. పార్లమెంట్లో బిఆర్ఎస్ పక్షనేతగా తెలంగాణ రాష్ట్ర సమస్యలపై, కేంద్రప్రభుత్వ వైఖరిని ఎండగట్టడంలో ఆయన ప్రజాప్రతినిధిగా నిర్వహిస్తున్న కృషిని ప్రస్తుతించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ఛైర్పర్సన్ మొండితోక లత,వైస్పర్సన్ శీలంవిద్యాలత, ఎంపిపి లలితలతో పాటు పార్టీ మండల,పట్టణ బాద్యులు, కౌన్సిలర్లు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# రేవంత్రెడ్డి'ని కలిసిన నాయకులు



మధిరటౌన్,మార్చి15(ప్రభాతవార్త

హాత్సే హాత్జోడో యాత్రలో బాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటిస్తున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్రెడ్డిని బుధవారం మధిర మండలానికి చెందిన మాజీఅధ్యక్షుడు జవ్వాజి ఆనందరావు,సీనియర్ నాయకుడు కర్లపూడి అప్పారావు,దోర్నాలవెంకటరవి, ఆవులగురుబ్రహ్మం తదితరులు కలిసి శాలువాతో సత్కరించి సంఘీబావం ప్రకటించారు. రాష్ట్రంలో రాహూల్గాంధీ కొనసాగించిన పాదయాత్రను కొనసాగింపుగా పిసిసి అధ్యక్షుని హోదాలో రేవంత్రెడ్డి చేస్తున్న పాదయాత్ర కాంగ్రెస్పార్టీకి పునర్వైభవాన్ని తీసుకువచ్చేందుకు దోహదపడుతుందని అన్నారు.

# అనుమానాస్పదంగా మహిళ మృతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం శివారు ప్రాంతం ఆంధ్ర సరిహద్దు సుందరయ్యనగర్ కాలనీ వద్ద గుర్తు తెలియని మహిళ మృతిచెందిన సంఘటన బుధవారం



చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. సుందరయ్యనగర్ శివారు ప్రాంతంలో ముళ్ళ పొదల్లో గుర్తు పట్టలేని స్థితిలో మహిళా మృతదేహం ఉందని స్థానికులు గుర్తించి అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పోలీసు అధికారులకు సమాచారం అందించారు. ఎటపాక సీ.ఐ గజేంద్రకుమార్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని మహిళ మృతదేహాన్ని పరిశీలించి చుట్టుపక్కల వారిని విచారించగా ఎటువంటి మృతురాలు గురించి ఎటువంటి సమాచారం లభించలేదు. మృతురాలు సుమారు 25 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండి గుర్తించడానికి వీలు లేనట్లు ముఖం స్థితిలో ఉంది. ఎక్కడి నుండో మహిళను హత్య చేసి తీసుకువచ్చి ఈ ప్రదేశంలో పడవేసి ఉండవేసి ఉంచునని స్థానికులు అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




# ఘనంగా ఎంపీ నామ పుట్టినరోజు వేడుకలు



ఎర్రుపాలెం, మార్చి 15, ప్రభాతవార్త :

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు టీఆర్ఎస్ పార్టీ లోక్సభ పక్షనేత పెద్దలు నామా నాగేశ్వరరావు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు టీఆర్ఎస్ పార్టీ లోక్ సభ పక్షనేత పెద్దలు నామా నాగేశ్వరరావు జన్మధినోత్సవం సందర్భంగా స్దానిక టీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నందు కేక్ కట్ చేసి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల వైస్ ఎంపీపీ సురనేని రామకోటేశ్వర్, మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాస్రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ వేమిరెడ్డి, బాల రాఘవరెడ్డి, ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, ఎంపీటీసీ షేక్ మస్తాన్వలి, భీమవరం ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, మహిళా మండల సభ్యురాలు పులి శిరీష, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నం రాము జన్మదినోత్సవం సందర్భంగా స్దానిక టీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నందు కేక్ కట్ చేసి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల వైస్ ఎంపీపీ సురనేని రామకోటేశ్వర, మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాస్రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ వేమిరెడ్డి బాలరాఘవరెడ్డి, ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, ఎంపీటీపీ షేక్ మస్తాన్వలి, భీమవరం ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, మహిళా మండల సభ్యురాలు పులి శిరీష, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నం రాము, దేవరకొండ రవి, కొండపాటి సాంబశివరావు, బుడిగల్లి ప్రకాష్, గుర్రాల పుల్లారెడ్డి, ఆకుల నాగేశ్వరరావు, తుపాకుల నాగేశ్వరరావు, భాస్కర్, బాలాజీ, బొర్రా నర్సరావు తదితరులు పాల్గొన్నారు.


# ప్రశాంతంగా ఇంటర్ ఫస్ట్ రీక్ష

ఎర్రుపాలెం, మార్చి 15, ప్రభాతవార్త :



మండల పరిధిలోని బనిగళ్ళపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష బుధవాంర నిర్వహించారు. ఈ పరీక్షలకు 291 విద్యార్థిని విద్యార్థులకు గాను 18మంది గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ చీఫ్ సూపర్నెంట్ నారు రమణారెడ్డి తెలిపారు. సెంటర్ పరిసర ప్రాంతాలలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎర్రుపాలెం సబ్ ఇన్సిపెక్టర్ ఆఫ్ పోలీస్ సురేస్ కళాశాలను సందర్శించి సెంటర్ నందు బందోబస్తును పర్యవేక్షించారు. పరీక్ష జరుగుతున్న అన్ని రోజులు కళాశాల చుట్టుపక్కల 144సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. తొలిరోజు పరీక్ష తెలుగు సంస్కృతం జనరల్ ఫౌండేషన్ కోర్సుల యందు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.

# భట్టి చొరవతో కట్టలేరుకు సాగర్ జలాలు



ఎర్రుపాలెం, మార్చి 15, ప్రభాతవార్త :

స్దానిక శాసన సభ్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో బుధవారం ఉదయం కోంద్రుపాడు ఎస్కేప్ నుండి సాగర్ జలాలు కట్టేరు నదికి విడుదల చేశారు. నీటి విడుదల చేయించుట కొరకు కొంద్రుపాడు ఎస్కేప్ వద్దకు ఎర్రుపాలెం మండలం నుండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావులు వెళ్ళి నీటి విడుదల చేయించారు. వీరి వెంట రైతులు దారా శేషగిరిరావు, పాశం రవి, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, పాశం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## గుమ్మడి నర్సయ్య బయోగ్రఫీ చిత్రం ప్రారంభోత్సవం

ఇల్లెందు రూరల్, మార్చి 15 - ప్రభాతవార్త:



ఇల్లెందు మండలంలోని ఒక ఆదివారా గిరిజన బిడ్డ అయినటువంటి గుమ్మడి నర్సయ్య నిజాయితీపై ఒక చిత్ర పరిశ్రమ చిత్రీకరిస్తున్న బయోగ్రఫీ సినిమా భవిష్యత్తు భావితర రాజకీయ నాయకులకు కనువిప్పు కలిగించే ఒక నాయకుడి కథ. ఉమ్మడి ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల ఆదివాసీ బిడ్డ గుమ్మడి నర్సయ్య తాడిత పీడిత ప్రజల విముక్తి కోసం భూమి కోసం పోరాడుతున్నటువంటి ప్రజలకు ముందుండి నడిపించి ఎంతో మందికి పోడు భూములు పోడు వ్యవసాయాన్ని సమకూర్చినటువంటి నాయకుడు నర్సయ్య అని అన్నారు. టేకులగూడెం గ్రామంలో నివసిస్తున్న గుమ్మడి నర్సయ్య 25 సంవత్సరాల అసెంబ్లీ వెళ్లారు. ఈ ఆదివాసీ బిడ్డ అయిన గుమ్మడి నర్సయ్య ఆస్తులు, అంతస్తులు ఎలాంటి సంపదను సమకూర్చుకోలేదు. ప్రజల కోసం నిజాయితీ రాజకీయ జీవితాన్ని కొనసాగించారు. సినీ పరిశ్రమ డైరెక్టర్ మొదటిసారిగా కాచనపల్లిలోని అమరవీరుల స్థూపం నుంచే షూటింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ చిత్రం అంశం నిజాయతీ పరులైనటువంటి రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకంగా నిలిచి ఉండేలా ఉండాలని ఈ చిత్రం ఉద్దేశం అని డైరెక్టర్, ప్రొడ్యూసర్ పరమేష్ తెలిపారు.

## ఘనంగా ఎంపీ నామా జన్మదిన వేడుకలు

చంద్రుగొండ, మార్చి 15 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. దారా వెంకటేశ్వరరావు, జిల్లా కో ఆప్షన్ మెంబర్ రసూల్, జిల్లా నాయకుడు మేడ మోహన్‌రావు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, ఎంపీటీసీ లంకా విజయలక్ష్మీ, తుంగారం సర్పంచ్ బానోత్ కుమారి, రావికంపాడు సర్పంచ్ రనియా నాయక్, బెండాలపాడు సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, చంద్రుగొండ టౌన్ అధ్యక్షుడు సూరా వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వంకాయలపాటి బాబురావు, గడ్డం శ్రీను, పోశం హనుమంతరావు, బడికల శ్రావణ్ కుమార్, బండి శ్రీకాంత్, పల్లె వీరప్రసాద్, బాద్‌షా, కల్యాణపు శంకర్, బానోత్ బీలు నాయక్, కేలోత్ శ్రీను, భూపతి శ్రీను, చిన్న పిచ్చయ్య, తలారి నాగరాజు, గద్దల విజయ్, పోతురాజు రాజా, మల్లెం వెంకటేశ్వర్లు, గుగులోత్ రమేష్, జానకీ రాములు, శీలం సీతారామిరెడినడ, పాండ్ల అంజన్‌రావు, మందా అనీల్, శివ, గాలం రవి, జగన్, ఉప్పతల గణేష్‌లు పాల్గొన్నారు.



# పక్కా ప్రణాళికతో జంట నగరాలుగా తీర్చిదిద్దుతున్నా

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావు**

పాల్వంచ, మార్చి 15 - ప్రభాతవార్త:

పక్కా ప్రణాళికతోనే పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలనుజంట నగరాలుగా తీర్చిదిద్దుతున్నానని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికై చేపడుతున్న మన బస్తీ మనబడి కార్యక్రమంలో భాగంగా పాత పాల్వంచలోని హైస్కూల్‌కు రూ.45 లక్షలవ్యయంతో, ప్రాథమిక పాఠశాలకు 35 లక్షల వ్యయంతో చేపడుతున్న నిర్మాణ పనులను ఆయన శంకుస్థాపన చేసి ప్రారంభించారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో కొత్తగూడెం మున్సిపాలిటీకి రూ.115 కోట్లు, పాల్వంచ మున్సిపాలిటీకి రూ. వంద కోట్లు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దేలా కృషి



చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్‌కొత్వాల శ్రీనివాసరావు, శ్రీరాంమూర్తి, ఆశీర్వాదం, ఏఈ రాజగోపాల్, డీఈ మురళి, కొత్వాల సత్యనారాయణ, మంతపురి రాజుగౌడ్, కాంపెల్లి కనకేష్, కిలారు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ నామా జన్మదిన శుభాకాంక్షలు

ములకలపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :

ఖమ్మం ఎంపీ, లోక్‌సభ పక్ష నేత నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ములకలపల్లి సెంటర్‌లో మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నామా బర్తడే కేక్‌ను కట్‌చేసి నాయకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామా మరెన్నో పుట్టినరోజులు జరుపుకుని ప్రజలకు మరింత సేవచేయాలని ఆకాంక్షించారు. ఎంపీపీ మట్ల నాగమణి, ఎంపీటీసీ శెనగపాటి మెహరామణి, సర్పంచ్‌లు గడ్డం భవానీ, బైటి రాజేష్, వాడె నాగరాజు, సున్నం సుశీల, ఉపసర్పంచ్ శెనగపాటి అంజి, పువ్వాళ్ల మంగపతి, కొమరయ్య, పుష్పాల చందర్‌రావు, వడ్డే హనుమంతరావు, కోండ్రు సుందర్‌రావు, గడ్డం నతానియేల్, మాచినేని సత్యనారాయణ, కొండవీటి రాజారావు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఇంజరపు ఉమేష్, పుష్పాల సాయి, బిక్కమళ్ల సుధాకర్, పెనుబల్లి ప్రసాద్, సూరం పుల్లారావు, సున్నం రాజు, పొక్కిలి రాజు, సవలం రాము, గండూరి అనిల్, కొట్టే శేషు, సిద్ధిల వెంకటేష్, వేణు, సురేష్, కమ్మంపాటి ప్రవీణ్, సతీష్, ప్రసాద్, దుర్గారావు, బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కీచక ఉపాధ్యాయుడిని సర్వీస్ నుంచి తొలగించాలంటూ ఆందోళన

**- పాఠశాల ఎదుట ప్రజాసంఘాలు నిరసన**

జూలూరుపాడు మార్చి 15 - ప్రభాతవార్త:

విద్యార్థినుల పట్ల అభ్యకరంగా ప్రవర్తించినా కీచక ఉపాధ్యాయుడిని వెంటనే సర్వీస్ నుంచి తొలగించాలని బుధవారం మండల పరిధిలోని పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదుట ప్రజా సంఘాలు, దిశా సభ్యులు ఆందోళన చేశారు. కీచక ఉపాధ్యాయుడిని వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో ఫిజిక్స్ బోధన చేస్తున్న రామారావు ఏడవ తరగతి చదువుతున్న మైనర్ బాలికల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ ప్రవర్తించాడని విద్యార్థిని తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ విషయంపై ప్రజా సంఘాలు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నుంచి షేక్ నాగుల్‌మీరా, చాంద్‌పాషా, మంగీలాల్, నవీన్ రాథోడ్, లకావత్ నాగేశ్వరరావు, దిశ కమిటీ సభ్యులు సీతాకుమారి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నామా జన్మదిన వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, మార్చి 15 - ప్రభాతవార్త:

మండలంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొల్లు పద్మ, సర్పంచ్‌లు భూకానయ పద్మ, తాటి పద్మ, జక్కుల సుందర్, అన్వర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కలను నెరవేర్చండి

**- ధరఖాస్తుదారులందరికీ గృహవసతి కల్పించండి**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, మార్చి 15 - ప్రభాతవార్త:

పేద వర్గాల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వ చర్యలు వేగవంతం కావాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, ఇంటి స్థలాలు, రూ.3 లక్షల పథకం అమలు చేయాలని, కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో జరిగిన అవకతవలకు సరిచేసి నిజమైన పేదలకు



న్యాయం చేయాలని, ఇండ్లకు అర్హత పొందిన వారికి గృహ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. పట్టణంలోని వివిధ బస్తీల నుంచి తరలివచ్చిన పేద వర్గాల నినాదాలతో కార్యాలయ ప్రాంతం మారుమోగిందన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, వై.శ్రీనివాస్‌రెడ్డి, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, రత్నకుమారి, నాయకులు మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్‌కుమార్, నేరెళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం : ఎమ్మెల్యే

<u>చుంచుపల్లి, మార్చి 15 - ప్రభాతవార్త:</u>

దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. గౌతంపూర్‌లో జరిగిన మహిళా దినోత్సవంలో ఆయన పాల్గొని మహిళలను సన్మానించారు. సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలనున తీసుకొచ్చారని అనానరు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జక్కం రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎస్ఎస్‌వో రమణారెడ్డి, వైస్ ఎంపీపీ మల్లికార్జున్‌రావు, ఎంపీటీసీ రుక్మిణి, సర్పంచ్ పొడియం సుజాత, ఉప సర్పంచ్ రవి, అజీజ్ ఖాన్, కాపు కృష్ణ, కన్నె, రాసపల్లి ప్రసాద్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలి

<u>కొత్తగూడెం టౌన్, మార్చి 15 - ప్రభాతవార్త:</u>



కాన్షీరాం ఆశయ సాధన కోసం కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతిని నిర్వహించారు. కాన్షీరాం 89వ జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. గందం మల్లికార్జున్ రావు, నాగుల రవికుమార్, గుడివాడ రాజేందర్, కోలా మల్లికా, కేతిని కుమారి పాల్గొన్నారు.

## కార్పొరేట్ సివిల్ డిపార్ట్‌మెంట్‌లో భద్రత వారోత్సవాలు

<u>కొత్తగూడెం, మార్చి 15 - ప్రభాతవార్త:</u>



కార్పొరేట్ ఏరియాలో వార్షిక భద్రత వారోత్సవాలు 2023ను పురస్కరించుకొని కార్పొరేట్ ఏరియా సివిల్ కార్యాలయంలో భద్రత అవగాహన జరిగింది. సింగరేణి సివిల్ విభాగం బుధవారం వార్షిక భద్రత వారోత్సవాల్లో భాగంగా భద్రత పరికరాలపై అవగాహన కల్పించారు. అతిథులుగా జీఎం సేఫ్టీ రీజియన్ కుమారస్వామి, జీఎం సివిల్ రమేష్‌బాబులు పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులు, కార్మికులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం సైతం ఒక్కోసారి సమస్యగా మారుతుందని అన్నారు. సింగరేణి సంస్థలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సివిల్ రామకృష్ణ, డీజీఎం సివిల్‌రాజశేఖర్, డీజీఎం సేఫ్టీ రాజగోపాల్, ఎస్ఈ సివిల్ రవికుమార్, జేటీవో కరుణాకర్‌రెడ్డి, సివిల్ సూపర్‌వైజర్లు, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.



## విదేశీ ఉద్యోగాలకు నమోదు ప్రక్రియ, ఇంటర్వ్యూలు విజయవంతం

<u>కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 15 - ప్రభాతవార్త:</u>



జిల్లా ఉపాధి కల్పన అధికారిణి భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో టామ్ కామ్ ద్వారా జరిగిన విదేశీ ఉద్యోగార్థుల నమోదు ప్రక్రియ, ఇంటర్వ్యూ విజయవంతంగా జరిగింది. జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ... ప్రతిభ, పట్టుదల ఉంటే దేన్నైనా సాధించవచ్చని, యువత ఖాళీగా ఉండకుండా ఏదైనా పనిచేసుకోవాలని, తల్లిదండ్రులకు భారంగా ఉండొద్దని అన్నారు. జిల్లా ఉపాధి కల్పన అధికారిణి విజేత మాట్లాడుతూ... విదేశీ ఉద్యోగం అని లక్షలు లక్షలు దండుకుంటున్న దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వం ద్వారా విదేశీ ఉద్యోగాలు పొందే అవకాశాన్ని అర్హత గల నిరుద్యోగులందరూ వినియోగించుకోవాలని అన్నారు. మొత్తం 320 మంది హాజరుకాగా వారిలో 150 మంది ఇంటర్వ్యూలకు అర్హత సాధించారు. వీరిని విదేశీ క్లయింట్ ద్వారా చేసే ఇంటర్వ్యూకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో టీమ్ కామ్ ప్రతినిధులు శ్రావణి, విశాల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను ఆదుకోవాలి : ఎడవల్లి

<u>పాల్వంచ, మార్చి 15 - ప్రభాతవార్త:</u>

తెలంగాన రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించిన ఉద్యమకారులకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిసూనత ఉద్యమకారులను ఆదుకోవాలని పాల్వంచ పట్టణంలో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ సంఘీబావం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణాను వ్యతిరేకించిన వారుకేసీఆర్ పక్కన అధికారంలోకూర్చున్నారని, ఉద్యమకారులను హీనంగా తెలంగాణ ద్రోహులను వీరులుగా చూపి వారిని అందలం ఎక్కించారని, కోదండరాం లాంటి వారినే కేసీఆర్ తన అధికార దాహం కోసం పక్కన పెట్టారని, వ్యక్తులను, వ్యవస్థలను వాడుకొని వదిలేయడం కేసీఆర్‌కు తెలిసినంత ఎవరికీ తెలియదని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, చంద్రగిరి సత్యనారాయణ, రషీద్, గౌస్, ఉబ్బెన శ్రీను, రాము, పెద్ది తదితరలు పాల్గొన్నారు.

## గడ్డి మందు సేవించి యువకుడు మృతి

<u>ఆళ్లపల్లి ప్రభాతవార్త:</u>

గడ్డి మందు సేవించి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలో మర్కోడు గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సైలు రతీష్, అరుణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మర్కోడు గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన కీసరి ప్రవీణ్ సోమవారం మంగపేట మండలం సంఘంపల్లి పెళ్లివేడుకకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ద్విచక్ర వాహనం పడటంంతో స్వల్ప గాయాలవ్వడంతో తండ్రి కీసరిబాబు కుమారుడిని మందలించడంతో శనికావేశంలో గడ్డి మందు సేవించడంతో కటుంబ తక్షణ కుటుంబ సభ్యులు తెలుసుకోవడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎంలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో ఎస్ఐలు రతీస్, అరుణ్ మృతదేహాన్ని పంచనామా చేసి కేసు దర్యాప్తు చేస్తామని అన్నారు.




## ముస్లీం విద్యార్థులు ఈడబ్ల్యూఎస్‌తో నీట్‌కు ధరఖాస్తు చేసుకోండి

<u>కొత్తగూడెం, మార్చి 15 - ప్రభాతవార్త:</u>



దేశ వ్యాప్తంగా అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల కోసం నిర్వహించే నీట్ యూజీ 2023కు ముస్లీం విద్యార్థులు ఈడబ్ల్యూఎస్‌తో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా కోరారు. ఈడబ్ల్యూఎస్ ద్వారా సీట్లలో 10 శాతం రిజర్వేషన్‌తో పాటు పరీక్ష ఫీజులో కూడా రాయితీ ఉందని, ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని అన్నారు. మరింత సమాచారం కోసం 8520860785 నంబర్‌కు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## రాజ్‌భవన్ ముట్టడిలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు

<u>కొత్తగూడెం టౌన్, మార్చి 15 - ప్రభాతవార్త:</u>




కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో ఏఐసీసీ ఆదేశానుసారం రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమం జరిగింది. జిల్లా నుంచి మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న పాల్గొన్నరు. అదానీ కుంభకోణంలో బీజేపీ ప్రభుత్వ మద్దతును తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో స్వరాజ్యలక్ష్మి, స్వర్ణకుమారి, గీత పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ నామా జన్మదిన వేడుకలు

<u>కొత్తగూడెం టౌన్, మార్చి 15 - ప్రభాతవార్త:</u>



ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ, బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జేవీఎస్ చౌదరి ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఆవరణలో కేక్ కట్ చేశారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, లగడపాటి రమేష్, ఆనంద్, పరమేశ్వరి థియేటర్ మేనేజర్ శ్రీను, రాచకొండ హరి, సురేష్, జేవీఎస్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.






## ఇంటర్ పరీక్షలకు 27 మంది విద్యార్థులు గైర్హాజరు

### -మొదటిరోజు పరీక్షలు ప్రశాంతం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రారంభమయిన ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలకు 282 మంది విద్యార్థులకు గాను 255 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. కాగా 27 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు కళాశాల ఛీఫ్ సూపరింటెండెంట్ ఎల్.వెంకటేశ్వర్లు, డిపార్టుమెంటల్ అధికారి కే.గరుడచలం విలేకర్లకు తెలిపారు. గురువారం ఇంటర్‌మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం అవుతాయని, ఒక్కనిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి ప్రవేశం ఉండదని వారు తెలిపారు. ఇదిలా ఉండగా బుధవారం జరిగిన ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షా కేంద్రాన్ని దుమ్ముగూడెం తహసిల్దార్ కే.చంద్రశేఖర్, సీ.ఐ దోమల రమేష్, పరిశీలించారు.

## దళిత మహిళను వేధించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

హన్మకొండ ఎమ్మెల్యే ఒక దళిత మహిళను వేధించిన సంఘటనలో రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కే.దంతెనం గ్రామంలో జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. రాష్ట్రంలో దళితుల మీద, దళిత మహిళ మీద దురాక్రమణలు జరుగుతుంటే ప్రభుత్వం చూస్తూ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, హన్మకొండలో జరిగిన సంఘటనపై ఎమ్మెల్యేపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని అన్నారు. బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గురించి మహిళా లోకం, ప్రజాస్వామ్యం అని గొంతు చించుకుంటుందని, ఇప్పుడు దళిత మహిళకు ఇంత అన్యాయం జరిగితే ఒక మహిళా సంఘం కూడా మాట్లాడకపోవడం అనుమానాలకు తావిస్తుందని ఆయన అన్నారు. దళిత మహిళను వేధించిన హన్మకొండ ఎమ్మెల్యేపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల హనుమంతరావు, బిజేపీ మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్, కుర్సం వసంతరావు, కుర్సం నాగమణి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ట్రాక్టర్ దగ్ధం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:




మండల పరిధిలోని తాళ్ల గొమ్మూరు పంచాయతీ కార్యాలయానికి చెందిన ట్రాక్టర్‌కు గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి నిప్పు పెట్టారు. మంటలు ఎగిసిపడటంతో స్థానికులు గుర్తించి సర్పంచ్ ఉప సర్పంచ్‌లకు సమాచారం అందించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి మంటలు అర్పించినట్లు తెలిపారు. పంచాయతీ సర్పంచ్ పుల్లారావు, సెక్రటరీ మురళి, ఫిర్యాదు మేరకు బూర్గంపహాడ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమలమాడవీధుల్లో లక్ష్మీనగరం వాసి కీర్తనలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కో.ఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమంలో భాగంగా తిరుమల మాఢ వీధుల్లో 108 మంది కళాకారులు, మహిళలు బుధవారం కోలాటాలతో అన్నమయ్య కీర్తనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనగరం గ్రామనివాసి టీటీడీ హెచ్‌డీపీపీ ధర్మాచార్య, కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి పాల్గొని పద కవితా పితామహుడు తాళ్ళపాక అన్నమయ్య రచించిన కీర్తనలను ఆలపిస్తూ పలువురిని అలరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమత రస రాష్ట్ర జనరల్ సెక్రటరి జైపాల్‌రెడ్డి, పలువురు కళాకారులు పాల్గొన్నారు.





# ఘనంగా కాన్షిరాం జయంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షిరాం జయంతి వేడుకలను మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో డీఎస్‌పీ నర్సాపురం సెక్టార్ అధ్యక్షుడు కనుకు సాగర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సమూహామైన బహుజన సమాజానికి రాజ్యాధికారం సాధించిన మహనీయుడు కాన్షిరాం అని భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఎస్‌పీ ఇంచార్జ్ తడికల శివకుమార్ అన్నారు. రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగులు గ్రూప్ 1 పరీక్షలకు వ్యయ ప్రయాసాలకు శ్రమిస్తుంటే పేపర్ లీకేజీ ద్వారా వాళ్ళ ఆశలపై నీళ్ళు చల్లారని, దీని వెనుక బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఎవరున్నారో తేల్చాలని, టీఎస్‌పీఎస్‌ఈ చైర్మన్ జనార్దన్‌రెడ్డిని తక్షణమే ప్రభుత్వం తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ పాడుతూరి రవీంద్రప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు కంచర్ల సింహాద్రి, ప్రధాన కార్యదర్శి కొప్పుల నారాయణ, ఆ పార్టీ నాయకులు సోందె జానకిరావు, పూనెం ముకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ హాత్‌సేహాత్ విధి విధానాలపై విస్తృత ప్రచారం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్‌జోడో యాత్రకు స్ఫూర్తిగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ ఛీఫ్ ఎనుముల రేవంత్‌రెడ్డి చేపడుతున్న హాత్ సే హాత్ జోడో యాత్ర విధి విధనాలను గ్రామాల్లోని ఇంటింటికి, గడప గడపకు అందించాలనే ధృడ సంకల్పంతో బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ పంచాయతీలోని బత్తులనగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తలపెట్టబోయే రైతు డిక్లరేషన్ విధివిధానాలను వివరిస్తూ కాంగ్రెస్ పినపాక నియోజకవర్గ యువనేత, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ సోందె గోవింద్, శర్మా శ్రీరాములు, పాయం వీరభద్రం, సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు బొర్ర భద్రయ్య, బొర్ర సత్యనారాయణ, ఎండీ షకీల్, వర్సా వీరభద్రం, ముద్రం రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## వెలుగు, వీ-6 ఛానల్‌పై ఆంక్షలు అప్రజాస్వామికం .. గళమెత్తిన జర్నలిస్టులు

### -అంబేద్కర్‌కు వినతిపత్రం సమర్పణ

భద్రాచలం, ప్రభాతవార్త :




మీడియా రంగంపై బిఆర్ఎస్ పార్టీ విధిస్తున్న ఆంక్షలకు వ్యతిరేకంగా భద్రాచలంలో బుధవారం స్థానిక జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేశారు. వివరాలలోకి వెళితే .. వీ -6, వెలుగు పత్రికలపై బిఆర్ఎస్ పార్టీ ఆంక్షలు విధించడంపై జర్నలిస్టు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తూ భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు బీ.వీ.రమణరెడ్డి మాట్లాడుతూ .. కలానికి సంకెళ్ళు వేయడం, ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని, తక్షణమే బిఆర్ఎస్ పార్టీ మీడియాపై పెట్టిన ఆంక్షలను ఎత్తివేయాలని అన్నారు. సోమరౌతు శ్రీనివాసరావు, జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పోకల శ్రీనివాసరావు, తోకల నాగేశ్వరరావు, దిలీప్‌కుమార్, పిల్లి రాజు, యెర్రం శెట్టి కృష్ణ, బంధు కిరణ్, లక్ష్మీకాంత్, బోనాల లక్ష్మీనరసింహారావు, క్రాంతి, రంజిత్, రాజాకిరణ్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు







**ఖమ్మం విద్యావిభాగం, మార్చి 15 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమై మొదటిరోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రశాంతంగా జరిగినట్లు అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ అన్నారు. జిల్లాలో బుధవారం 16,023 మంది జనరల్ విద్యార్థులకు గాను 15,473 (96.57%) హాజరు, 550 (3.43%0 మంది విద్యార్థులు గౌర్హాజరు కాగా, 2.563 మంది ఒకేషనల్ విద్యార్థులకు గాను 2,253(87.90%) మంది విద్యార్థులు హాజరు, 310 (12.10%) మంది విద్యార్థులు, మొత్తంగా 18,586 మంది విద్యార్థులకు 17,726 మంది విద్యార్థులకు గాను 17,726 (95.37%) మంది హాజరు, 860 (4.63%) మంది విద్యార్థుల హాజరై పరీక్షలు వ్రాసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఎక్కడా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని అన్నారు. అంతకు ముందు ఉదయం అదనపు పరీక్షా నిర్వహణ సరళిని క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. పరీక్షా గదుల్లో తిరుగుతూ పరీక్ష నిర్వహణ తీరుని నిశితంగా గమనించారు. నియమ నిబంధనల మేరకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు

# బిజేపీ మతోన్మాద చర్యలను ప్రతిఘటిద్దాం

**-పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలి**

**-మాజీ ఎంపీ మిడియం బాబురావు, మచ్చా వెంకటేశ్వర్లు**




**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న మతోన్మాద చర్యలను ప్రతిఘటించాలని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మాజీ ఎంపీ మిడియం బాబూరావు, సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద యలమంచి సీతారామయ్య భవన్‌లో సీపీయం పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మిడియం బాబూరావు మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ .. కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగంపైన, ప్రజాస్వామ్యంపైన దాడులు జరుగుతున్నాయని, పేద ప్రజలకు నడ్డి విరిచేలా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిత్యావసర సరుకుల ధరలను పెంచుకుంటూ మోయలేని భారాన్ని వేస్తున్నారని దుయ్యబట్టారు. కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీయం పార్టీ ఆధ్వర్యంలో జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ నెల 17న హన్మకొండలో ప్రారంభమయ్యే జనచైతన్య యాత్ర 20వ తారీఖున దుమ్ముగూడెం మండలంలో ప్రవేశిస్తుందని, ఈ జనచైతన్య యాత్రకు వేలాదిమందిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల నుండి మోటార్ సైకిల్‌పై ప్రారంభమయ్యే ర్యాలీ అనంతరం లక్ష్మీనగరంలోని ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు వేలాదిగా కార్యకర్తలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపీ మిడియం బాబూరావు, పోతునేని సుదర్శన్, అన్నవరపు కనకయ్య, మచ్చా వెంకటేశ్వర్లు, యలమంచి రవికుమార్, తదితర నాయకులు హాజరవుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యలమంచి వంశీకృష్ణ, యలమంచి రవికుమార్, కారం పుల్లయ్య, మర్మం చంద్రయ్య, బొల్లి సత్యనారాయణ, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, కే. సాంబశివరావు, టి.తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** ఇంటర్ పరీక్షలు మండల కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాలలో బుధవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో విద్యార్థులతో కలిపి మొత్తం 288 మంది విద్యార్థులు ఉండగా 281 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఏడు మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ చీఫ్ సూపరింటెంట్ చిన్నా తెలియజేశారు. నిమిషం నిబంధన ఉండడంతో విద్యార్థులు పరీక్ష కేంద్రంకు అరగంట ముందుగానే హాజరయ్యారు. విద్యార్థులను తనిఖీ బృందం తనిఖీ నిర్వహించారు.

**-పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన డీఎస్‌పి**

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని బుధవారం పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, సిఐ నాగరాజుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలపై చీఫ్ సూపరింటెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఒకే చోట గుంపుకూడి ఉండొద్దని తెలియజేశారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలని సూచించారు. వీటితోపాటు స్థానిక అదనపు ఎస్ఐ భాక్య శ్రీను, హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, కానిస్టేబుల్ శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉచిత హోమియో వైద్య శిబిరం

**ఖమ్మం కార్పొరేషన్, మార్చి 15 ప్రభాతవార్త:**




జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డాక్టర్ కేర్ పాజిటివ్ హోమియోపతి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్యులు జి. రాజేష్‌బాబు బీపీ, షుగర్ వంటి మొదలైన వ్యాధులకు పరీక్షలు నిర్వహించడం, అక్యూట్, క్రానికల్ రుగ్మతలకు హోమియోవైద్యం ఎలా పనిచేస్తుందో వివరించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్, సెక్రటరీ అర్జున్ మాట్లాడుతూ.. ఇలాంటి క్యాంపులు నిర్వహిస్తూ హోమియోపతి వైద్యం ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకువెళ్తున్నందుకు డాక్టర్ కేర్ సంస్థ సీఈవో డాక్టర్ ఎం.ఎం. రెడ్డిని అభినందించారు. భవిష్యత్తులో ఇటువంటి క్యాంపులు మరెన్నో నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేర్ ఖమ్మం బ్రాంచ్ పీఆర్వో పి. ప్రణీత్ కుమార్ ఫార్మాసిస్ట్ అస్మా, గ్రంథాల అసిస్టెంట్ లైబ్రేరియన్ నాగన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నామ జన్మదిన వేడుకలు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత 17 సంవత్సరాలుగా నామా జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నామ యూత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దుద్దుకూరి రాజా ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ సిరిపురపు స్వప్న హాజరై భారీ కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచి పెట్టారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యాశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా దుద్దుకూరి రాజా మాట్లాడుతూ.. ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు నామా ట్రస్ట్ ఆధ్వర్యంలోని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇప్పటికే ఆయన సేవలు పట్ల జిల్లా ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆయన సేవలు మరింత విస్తృతం చేయాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నామా నాగేశ్వరరావు ఆయురారోగ్యాలుతో, సుఖసంతోషాలతో ఉండి, ప్రజలకు మరింత సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, బోల్లు శ్రీను, బొందయ్య, అవినాష్ పాల్గొన్నారు.

# ఇంటింటికీ నల్లాతో నీళ్ళు సీఎం కేసీఆర్ కృషి

**మేయర్ పునుకొల్లు నీరజ**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త**



ఇంటింటికీ నల్లాతో నీళ్ళు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు జిల్లాలో మంత్రి పువ్వాడ అజయ్‌కు దక్కుతుందని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. బుధవారం ఆ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ..మొన్నటి వరకూ అభివృద్ధి జరిగిందని చెప్పినా నోల్లే నేడు అభివృద్ధి జరగ లేదని విమర్శించడం సిగ్గు చేటని విమర్శించారు.జిల్లాలో జరిగిన అభివృద్ధిపై ఖమ్మం నడిబొడ్డున చర్చకు సిద్ధమని తెలిపారు.




## వంట గ్యాస్ ధరలు తగ్గించాలని జనచైతన్య యాత్ర

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 15:*



కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ భద్రాచలంకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు తూతిక ప్రసాద్ ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలో జనచైతన్య యాత్ర నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలతోపాటు గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మోటార్ సైకిల్‌పై తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ యాత్రను హైదరాబాద్ వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన సింగరేణి అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 15:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన రోడ్లు, డ్రైన్లను ఏరియా అధికారులు బుధవారం పరిశీలించారు. మండలంలోని అశోక్‌నగర్, సాయినగర్ తదితర ప్రాంతాల్లో రూ.18లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్లు, డ్రైన్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించినట్లు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ తెలిపారు. ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, ఎస్.రమేష్, అనురాధ, బాబుల్‌రాజు, పీఆర్ఏఈ రెనాల్డ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ మొదటిరోజు పరీక్షలకు 120మంది హాజరు

*అశ్వాపురం,మార్చి15,ప్రభాతవార్త.*

అశ్వాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటిసంవత్సరం పరీక్షలకు 120మంది విద్యార్దులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సపాల ఎన్ సత్యప్రకాష్ తెలిపారు. మొదటి సంవత్సరం చదివిన 130మంది విద్యారు ్దలలో 10మంది పరీక్షలకు హాజరు కాలేదని తెలిపారు.ఎస్సై సముద్రాల జితేందర్ నేతృత్వంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్దులవద్ద డిజిటల్ వాచ్, బ్లూటూత్, ట్యాబ్‌లు, డిజటల్ పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించి,లేవని నిర్ధారి ంచుకొని ఎగ్జామ్‌హాల్లోకి పంపారు.



# ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 15:*



మణుగూరు మండల కేంద్రంలో బుధవారం ఇంటర్మీడియల్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనవి. మణుగూరులో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా తొలి రోజు మొదటి సంవత్సరం విద్యార్థులు 519 మంది ఉండగా 486 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 33 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 310 మంది విద్యార్థులకు గాను 291 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 19 మంది గైర్హాజరు అయ్యారు. కృష్ణవేణి జూనియర్ కళాశాలలో 209 మంది విద్యార్థులకు గాను 195 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 14 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మణుగూరు




తహసీల్దార్ కె.నాగరాజు తెలిపారు. ఈ రెండు పరీక్ష కేంద్రాల వద్ద మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల విద్యార్థులతో పాటు ఒకేషనల్ కళాశాలల విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారు. ఈ పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనల మేరకు ఒక్క నిమిషం ఆలస్యమైతే అనుమతి లేదని అధికారులు చెప్పడంతో విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు తరలి వచ్చారు. ఈ పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ నిర్వహించారు.



## తల్లిదండ్రుల గొప్ప మనస్సును స్ఫూర్తిగా తీసుకోవాలి

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 15:*



తమ బిడ్డల భవిష్యత్తు ముఖ్యమని భావించి ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లిదండ్రుల గొప్ప మనస్సును ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం ఏరియా జీఎం కార్యాలయంలో కారుణ్య నియామకాల్లో భాగంగా సింగరేణి సంస్థలో నలుగురికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణ ,నిబద్ధతతో పని చేసి సింగరేణి సంస్థకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా అధికార ప్రతినిధి సలగల రమేష్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, పర్సనల్ ఆఫీసర్ రరామేశ్వర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ ఠాకూర్, టీబీజీకేఎస్ నాయకులు అబ్దుల్ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణవైద్యులు స్థాయికి మించిన వైద్యం చేయరాదు

*అశ్వాపురం,మార్చి15,ప్రభాతవార్త.*



గ్రామీణవైద్యులు స్థాయికి మించి వైద్యం చేయరాదని జిల్లా మలేరియా కన్సల్టెంట్ పోలెబోయిన క్రిష్ణయ్య అన్నారు.అమెర్దా పంచాయతీలో ప్రబలుతున్న విషజ్వరాల నేపథ్యంలో బుధవారం జిల్లా సహాయ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమీపగ్రామాల పీఎంపీ మరియు ఆర్ఎంపీలకు ప్రథమచికిత్సలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరాలకు ఫ్లూయిడ్స్ ఎక్కించరాదని,షెడ్యూల్డ్ హెచ్ డ్రగ్స్ వాడరాదని,అంటువ్యాధులను గుర్తించినపుడు వెంటనే ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యసిబ్బందికిగాని డాక్టరుగాని తెలియజేయాలని, సీజనల్ వ్యాధులపట్ల,తీసుకోవాల్సిన జాగ్రత్తలపట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యా నాయక్,ఎంటీఎస్ కొమరం అరుణ్‌బాబు,హెచ్ఏలు కిరణ్, రాజేష్,ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మహిళ మృత దేహం లభ్యం

*పినపాక ప్రభాతవార్త:*

పినపాక మండలం పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన తిర్లాపురంలో గుర్తు తెలియని మహిళ మృత దేహం లభ్యం అయ్యింది. స్థానిక ఏడూళ్ళ బయ్యారం సీఐ రాజగోపాల్ తెలిపిన వివరాల ప్రకారం తిర్లపురం గ్రామ శివారులో నూప రామయ్య అనే రైతుకు చెందిన వరి పోలంలో గుర్తు తెలియని మహిళ చనిపోయి కుళ్లిపోయిన స్థితిలో పడి ఉందని, మృతురాలి వయసు



సుమారు 50 నుండి 55 సంవత్సరాలు మధ్య ఉంటుందని తెలియజేశారు. మృతురాలి శరీరంపై ఆకుపచ్చ రంగు, బ్రౌన్ కలర్ ధరించిన దుస్తులు ఉన్నట్లు తెలిపారు. సుమారు మూడు నాలుగు రోజుల క్రితం చనిపోయి కుళ్ళిపోయిన స్థితిలో ఉందని చనిపోయిన మహిళను ఎవరైనా గుర్తించినట్లయితే స్థానిక ఏడూళ్ళ బయ్యారం పోలీసులకు లేదా 8712682101 మొబైల్ నంబర్‌కు సమాచారం తెలియజేయవలసిందిగా సీఐ రాజగోపాల్ కోరారు.

# గ్రంథాలయాన్ని ప్రారంభించిన జీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలో సింగరేణి సేవా సమితి ద్వారా సీఈఆర్ క్లబ్‌లో నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని జేకే కాలనీలని బి-7 క్వార్టర్‌లో బుధవారం గ్రంథాలయాన్ని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ సామాజిక సేవ చేయడంలో ముందు వరుసలో ఉంటుందని, సీఈఆర్ క్లబ్ నుంచి గ్రంథాలయాన్ని జేకే కాలనీకి మార్చడం ద్వారా చుట్టపక్కల ఉన్న విద్యార్థులకు, పటీ పరీక్షలకు సిద్ధం అయ్యే అభ్యర్థులకు అందుబాటులో ఉంటుందని, ఏర్పాటు చేశామన్నారు. ఈ గ్రంథాలయాన్ని అందరూ ఉపయోగించుకొని, తమ మేథాశక్తిని పెంపొందించుకోవాలని, పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు జి.శ్రీహరి, కె.సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ పాల్గొన్నారు.




## ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం





**టేకులపల్లి, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం లాంగ్వేజ్ పేపర్ పరీక్ష బుధవారం ప్రశాంతంగా కొనసాగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కల్పన తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులు 121 మంది హాజరు కావల్సి ఉండగా 112 మంది హాజరు కాగా 9మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని మండల తహశీల్దార్ అహ్మద్ పాషా, టేకులపల్లి సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రమణారెడ్డి, ఎంపీడీవో దుదుకూరి బాలరాజులు పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి హజరైనట్లు వివరించారు.

## జేకే-5 ఉపరితల గని ఉద్యోగులను అభినందించిన జీఎం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితల గనిలో నిర్వహించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం 14,146 టన్నుల బొగ్గుఉత్పత్తి, రవాణా చేసినందుకు గాను ఉద్యోగులను ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు అభినందించారు. ఇందుకు సహకరించిన ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మిక సంఘ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మొత్తం ఉత్పత్తిలో రిలే-ఎలో 5137 టన్నులు, రిలే-బిలో 4662 టన్నులు, రిలే-సిలో 4347 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి రవాణా చేశారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్పూర్తితో కృషి చేస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని ఆకాంక్షిస్తున్నామని జీఎం తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి పంజాల శ్రీనివాస్,, మేనేజర్ పులి పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.శ్రీహరి, గుర్తింపు సంఘం నాయకులు ఎస్.రంగనాథ్, జి.సంజీవరావులు పాల్గొన్నారు.

## ఆస్కార్ అవార్డు గ్రహితకు ఘన సన్మానం



**కామేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :** ఆస్కార్ అవార్డు గ్రహిత దేశం గర్వించదగ్గ తెలుగు ముద్దుబిడ్డ సంగీత దర్శకులు ఎంఎం కీరవానికి జన్మనిచ్చిన మహానుభావులు శివశక్తి దత్త రచయిత దర్శకులుకి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ కోశాధికారి భట్టు వెంకన్న, ఎబిబిఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి భట్టు నాగేశ్వరరావు విఎన్ బ్రదర్స్ బుధవారం ఘనంగా సన్మానించారు.తెలుగు చలనచిత్ర రంగానికి ప్రపంచవ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలు తెచ్చిన ఆర్ఆర్ఆర్ దర్శకులు రాజమౌళి తెలుగుజాతి కీర్తిని ఖండాంతరాలుగా వ్యాప్తి చేయడమే కాకుండా భారతదేశమే గర్వించదగ్గ దర్శకులుగా నిలిచారని ఆ సినిమాకి అద్భుతమైన సంగీతంను అందించిన కీరవాణి కళమ్మ తల్లి వారసత్వాన్ని పునికి పుచ్చుకుని శివశక్తి దత్త కుమారులు కావడం గర్వకారణంగా ఉందని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ కోశాధికారి వెంకన్న పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ... తెలుగు చలనచిత్రంలో 24గ్రాఫ్స్ గురించి దేశ నలుమూలల కళాకారుల గొప్పతనాన్ని చాటిన రాజమౌళికి, కీరవాణికి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.ఈ ఆనందంలో శివశక్తి దత్త నివాస గృహంలో విఎన్ బ్రదర్స్ వారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.అనంతరం శివశక్తి దత్త రచించిన వైనతేయం గ్రంథమును విఎన్ బ్రదర్స్‌కి బహుకరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ రాజగోపాల్, చిరంజీవి, శివ ప్రొడక్షన్ మేనేజర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక చేయూత



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని దాసుతండా గ్రామంలో ఇటీవల కరెంట్ షాత్‌తో చనిపోయిన మాలోత్ జగ్యా కుటుంబానికి టేకులపల్లి ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ఎంసీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ చేతుల మీదుగా బుధవారం 35వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ ట్రాక్టర్ యూనియన్ నాయకులను, సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో బోడ బాలునాయక్, భూక్య బాలకృష్ణ, బదావత్ బాన్సింగ్‌నాయక్, అంబాల బాలయ్యగౌడ్, రమేష్, తోటకూరి కృష్ణయ్య, మూడ్ నాగేశ్వరరావు, సతీష్, చంద్రశేఖర్, దేవా, ఈరు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో వాహనాల లక్కీడ్రా నిర్వహణ



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలో గనులు, విభాగాలలో ఆరు రవాణా వాహనాలకు బుధవారం లక్కీ డ్రాను జీఎం కార్యాలయంలో నిర్వహించారు. లక్కీ డ్రాలో ఎంపిక కాబడిన విజేతలకు ఇల్లెందు ఏరియా అధికారులు అభినందించారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం ఇఅండ్ఎం జి.ప్రభాకర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ బి.రామచంద్ర, ఏరియా పర్చేజ్ అధికారి ఎస్.దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భట్టి పాదయాత్రను జయప్రదం చేయండి

**కామేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :** సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి బుధవారం పిలుపునిచ్చారు.హాత్ సే హాత్ జోడో యాత్రకు కొనసాగింపుగా ఆదిలాబాద్ జిల్లా బోథ్ నుంచి గురువారం యాత్ర ప్రారంభిస్తారని భారీ సంఖ్యలో కామేపల్లి మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని ఆయన పాదయాత్రను జయప్రదం చేయాలన్నారు.మండుటెండలను సైతం లెక్కచేయకుండా మల్లు భట్టి బిక్రమార్క 91రోజుల పాటు దాదాపు 1,365 కిలో మీటర్ల మేరకు పాదయాత్ర చేస్తున్నారని, బోథ్ నియోజకవర్గంలోని హుత్నూరు మండలం పీప్పిరి గ్రామంలో సాయంత్రం 4గంటలకు మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర ప్రారంభమై అదిలాబాద్ జిల్లా నుండి ఖమ్మం వరకు కొనసాగే ఈ యాత్ర మొత్తం 39 నియోజకవర్గాల మీదుగా సాగనుందని ఆయన వెల్లడించారు.

## కాన్షీరాం ఆశయాలను కొనసాగిస్తాం : బొమ్మెర



**గుండాల, మార్చి 15 ప్రభాతవార్త :** అను నిత్యం పేద ప్రజల అభ్యున్నతికై పాటుపడిన బహుజన సమాజ్‌పార్టీ (బిఎస్‌పి) వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షీరాం ఆశయాలను కొనసాగిస్తామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బొమ్మెర రాంబాబు అన్నారు. మండల కేంద్రంలో కాన్షీరాం 89వ జయంతిని బుధవారం ఘణంగా నిర్వహించారు. కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలువేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిఎస్‌పి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజా సమస్యలు బహుజన రాజ్యంతోనే పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈసం వీరస్వామి, యనగంటి సంపత్, అనిల్, నర్సింహారావు, పాపారావు, క్రాంతి, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని పర్యవేక్షించిన డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో



**కామేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం గోవింద్రాల, రుక్కితండాలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రాంబాబు బుధవారం పర్యవేక్షించారు. శిబిరం నిర్వహణ, పరీక్షల తీరు తెన్నులు, గ్రామస్తుల వినియోగం, కంటి అద్దాల పంపిణీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సిబ్బందికి పలు సలహాలు, సూచనలు కూడా చేశారు .ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని, శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అంధత్వం నుండి రక్షణ పొందేందుకు కంటి వెలుగు శిబిరాలు ఎంతగానో దోహదపడ్తాయన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నెల్లూరి చందన, సర్పంచ్ లకావత్ భీమ, నేత్ర వైద్య సహాయక నిపుణులు రాజశేఖర్, సంపూర్ణ, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం

**కామేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:** బీజేపీ మతోన్మాద కార్పోరేట్ విధానాలను వ్యతిరేఖించాలని సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ పిలుపు నిచ్చారు.సంక్షేమం మతసామరస్యత, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం పోరాడాలని అన్నారు.కామేపల్లిలో బుధవారం పోస్టర్‌లను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండలో జరుగుతున్న సీపీఎం పార్టీ జన చైతన్య యాత్రను రాజకీయాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల నాయకులు ఉపతల వెంకన్న, మండల నాయకులు భాగం రామారావు,ఏర్పుల శాంతయ్య, సీఐటీ నాయకులు రమణ, డివైఎఫ్ఐ నాయకులు గోపి, సర్వయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోలమాంబదేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే మెచ్చా



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామం వద్ద వేంచేసి ఉన్న శ్రీ పోలమాంబదేవి జాతర మహోత్సవం వైభవోపేతంగా జరుగుతున్నాయి. కాగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఇదిలా ఉండగా ఆలయానికి విచ్చేసిన మెచ్చాను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయానికి వచ్చే మార్గంలో వంతెన అవసరం ఉందని గ్రామస్థులు తెలపడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి అంచనా వేసి ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మోహన్‌రెడ్డి, బిర్రం వెంకటేశ్వరావు, యుఎస్ ప్రకాషరావు, మోటూరి మోహన్,, లోకేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నామా జన్మదిన వేడుకలు



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎంపి నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్‌చేసి పలువురికి పంపిణీ చేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎవరికి ఎటువంటి సమస్య ఉందని తెలిపానా వెంటనే స్పందించే వ్యక్తి నామా నాగేశ్వరరావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఫణీంద్ర, నారం రాజశేఖర్, శ్రీనావాసరావు, వెంకటేశ్వరావు, మోహన్‌రెడ్డి, రాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు దుస్తులు పంపిణీ



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

పట్టణంలోని అమ్మసేవా సదనంలో అనాధలకు బుధవారం దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఖమ్మం ఎంపి నామా జన్మదిన వేడుకలను నాయకులు బిర్రం వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి అనాధలకు దుస్తులు పంపిణీ చేసి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, యుఎస్ ప్రకాషరావు, ఆశ్రమ నిర్వాహకురాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లిబాబుయాదవ్

కామేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:

పండితాపురం గ్రామానికి చెందిన జంగా వెంకటరెడ్డి, నాగమణి దంపతుల కుమారుడు జంగా నవీన్‌రెడ్డి, ప్రతిమల వివాహ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ బుధవారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో సర్పంచ్, ప్రజాప్రతినిధులు,మేకల మల్లికార్జున్, ఎస్‌కె పాషా, లాలు, పండితాపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు



సత్తుపల్లి, మార్చి 15,ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలం, గంగారంలోగల సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం టాస్క్ వారి సహకారంతో ఎస్‌పీఆర్ హ్యూమనన క్యాపిటల్ సోలుషన్స్ ప్రైవేట్ కంపెనీ లి॥వారిచే బుధవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఇంజనీరింగ్ నాల్గవ సంవత్సరం విద్యార్థినీ,విద్యార్థులకు్ సీఎస్ఈ , ఈసీఇ, ఇఇఇ, మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు 62 మంది హాజరైనారని కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డా. డిఎన్. వి. కృష్ణారెడ్డి తెలిపారు. ఈ ఇంటర్వ్యూలు రాత పరీక్ష, గ్రూఫ్ డిస్కర్షన్స్,టెక్నికల్ రౌండ్, హెచ్ ఆర్ ఇంటర్వ్యూల ద్వారా 16 మందిని ఎంపిక చేసినట్లు కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ ప్రవీణ్, టెక్నికల్ మేనేజర్ కె. వివేక్‌లు తెలియజేశారు. ఎంపికైన వారు వార్షిక పరీక్షలు పూర్తయిన వెంటనే ఉద్యోగంలో చేరాల్సి ఉంటుందని,వీరికి వేతనాలు రూ. 3 లక్షల 25వేలు ఉంటుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ప్రముఖ పారిశ్రామిక వేత్త, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, హెటిరో డ్రగ్ అధినేత, రాజ్య సభ్యులు డా.బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వీఆర్ఎస్ ద్వారా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అలాగే కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ డా. చెన్నుపాటి విజయ్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డా.ఊటుకూరి శేషారత్నకుమారి, చీఫ్ కౌన్సిలర్ కోటగిరి వెంకట జవహన్,టాస్క్ ఇంచార్జి బత్తిని సంతోష్ కుమార్, అధ్యాపకులు, తోటి విద్యార్థులు ఎంపికైన వారికి అభినందనలు తెలిపారు.

## మోటార్ సైకిళ్లు దొంగ అరెస్టు

సత్తుపల్లి, మార్చి 15,ప్రభాతవార్త:

మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని బస్టాండ్ సమీపంలో బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సిఐ టి. కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం ... ఆంధ్రా రాష్ట్రం జంగారెడ్డిగూడెం మండలం, బత్తెనపాలెం గ్రామానికి చెందిన కరెడ్ల దుర్గా ప్రసాద్, అలియాస్ దుర్గారావు (33)మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతన్నట్లు, గతంలో కూడా 2 కేసులు నమోదైయ్యాయని సీఐ తెలిపారు. దొంగను అరెస్టు చేసి అతని వద్ద రెండు ఉన్న రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కరుణాకర్ తెలిపారు.

## పిడమర్తికి ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి లేదు

సత్తుపల్లి, మార్చి 15,ప్రభాతవార్త:



సత్తుపల్లి నియోజకవర్గం ఎల్లలు తెలియని పిడమర్తి రవికి ప్రజాధరణ పొంది ప్రజలలో తిరుగుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను విమర్శించే స్థాయిలేదని వేంసూరు మండల బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో సత్తుపల్లి నియోజక వర్గానికి రెండు దఫాలుగా బీఆర్ఎస్ తరుపున పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ సిఎం కేసీఆర్ భిక్షతో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పధవిని అనుభవించి ఏ ఒక్కరికీ కూడా సహాయం చేయకుండా నియోకవర్గంలో ఐదుశాతం కూడా ప్రజాధరణ పొందని నువ్వు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెంపుపు కుక్కగా ఉంటూ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యని విమర్శిస్తే సహించేది లేదని రావూరి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియోజకవర్గంలో ఏఒక్క కుటుంబానికి కానీ, వ్యక్తికి కానీ, పత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ ఉపయోగపడనివాడివి ప్రెస్ మీట్లు పెట్టి అనవసరంగా మాట్లాడితే నిన్ను నియోజకవర్గంలో ఎస్సీ కులాల వారే తరిమికొడతారని, పొంగులేటి పెంపుడుకుక్కలా ఉంటూ నీ నోటికి వచ్చింది మాట్లాతున్నానని, చైర్మన్‌గా ఐదేళ్లు ఉండి నువ్వు వెలగబెట్టింది ఏమిటి అని, నువ్వు ఎంత సంపాదించింది గార్లఒడ్డు ప్రజలు చెబుతున్నారని ఆయన ఆరోపించారు. ఎక్కడో ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్నవాడిని సీఎం ఏసీఆర్ పుణ్యమా అంటూ బీఆర్ఎస్ పార్టీ తరపున టికెట్టు ఇచ్చి నిన్ను గుర్తించి పదవి కట్టబెట్టినందుకు తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే నీలాంటి మనస్తత్వం కలవాడిని నియోజకవర్గానికి రాకుండా తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని పిడమర్తిని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ మోహన్‌రావు, పుల్లారావు,కుంట విశ్వనాథం, కంచర్ల రవి,తేనేటి వెంకయ్య ఉన్నారు.




## ఘనంగా నామా జన్మదిన వేడుకలు



దమ్మపేట, మార్చి 15 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో బుధవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను భిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర బ్ంగా ప్రధాన సెంటర్‌లో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపిపి సోయం ప్రసాద్, గారపాటి సూర్యనారాయణ, దొడ్డాకుల రాజేశ్వరరావు, పర్వతనేని రామకృష్ణ, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, అచ్యుతరావు, బుడే, దొడ్డా రమేష్, అబ్దుల్‌జిన్నా, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు జయంతి వేడుక

దమ్మపేట, ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో నేడు అనగా గురువారం అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు వాసవిక్లబ్ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద జరిగే కార్యక్రమంలో వాసవిక్లబ్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, అభిమానులు హాజరు కావాలని తెలిపారు.

## నేడు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

దమ్మపేట, ప్రభాతవార్త:

నేడు మండల కేంద్రం దమ్మపేటలో పలువురు లబ్దిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ స్వామి ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు హాజరు అవుతారని ఆయన చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.

## పోషకాహారంపై అవగాహన



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దురదపాడు గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహారంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రోజారాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని లోప పోషణతో ఇబ్బందులు పడుతున్న పిల్లలను గుర్తించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందించే సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సౌజన్య, ఎఎన్ఎం రామలక్ష్మి, భూలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు కష్టపడాలి

**కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 15**

విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే క్రమంలో ఇష్టంతో చదవాలని కారేపల్లి ఎస్ఐ పి రామారావు అన్నారు. సింగరేణి మండలం గేటుకారేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదవుతున్న 70 మంది విద్యార్థినిలకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను బుధవారం అందజేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థి నడుచుకోవాలని కోరారు. ప్రస్తుత పోటీ యుగంలో విద్యార్థులు



సెల్‌ఫోన్ల వినియోగం పూర్తిగా తగ్గించుకుని విద్యపై దృష్టి సారించాలన్నారు. భవిష్యత్ చదువులకు పదవ తరగతి పునాది వంటిదని గ్రహించాలన్నారు. పరీక్షల సమయంలో సమయం విలువ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని దానికి అనుగుణంగా శ్రమించాలన్నారు. పరీక్షలంటే భయాందోళనలు పడాల్సిన అవసరం లేదని ఆయా సబ్జెక్టులను మననం చేసుకుంటూ వచ్చిన వాటిని లిఖితపూర్వకంగా రాసుకుంటే ఎక్కువ గుర్తుంటుందన్నారు. పదవ తరగతిలో అందరు విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తారనే ఆశాభావం వ్యక్తం చేసారు. కస్తూరి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయసిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

**కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 15**

ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా వైరా క్యాంపు కార్యాలయంలో సింగరేణి మండలానికి చెందిన కార్యకర్తలు, నాయకులు రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల , ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, శివరాత్రి పార్వతి అచ్చయ్య, బానోత్ రమేష్,



సర్పంచ్‌లు బానోతు కుమార్ మొగిలి ఆదినారాయణ, కురసం సత్యనారాయణ, నాయకులు ముత్యాల సత్యనారాయణ, అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాసరావు, తోటకూరి రాంబాబు, నర్సింగ్ శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, కడియాల రాజు, దమ్మాలపాటి ప్రసాద్, రూప్లా, సొసైటీ డైరక్టర్లు దేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య, మార్కెట్‌కమిటీ డైరక్టర్ వాంకుడోతు నరేష్, ఎర్రబెల్లి రఘు, భూక్యా రాంకిషోర్ , బానోతు కోటి, బానోతు వీరన్న(వక్రం), సతీష్, అరుణ్‌కుమార్, రాగూర ప్రసాద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీటు వదలడు...వైరా మున్సిపాలిటీ నుంచి కదలడు

### డిప్యూటేషన్ అయిపోయినా ఎందుకో అంత ప్రేమ ఆ అధికారికి

**వైరా, మార్చి15,(ప్రభాతవార్త):**

వైరా మున్సిపాలిటీలో డిపిటేషన్ అయిపోయినా ఆ అధికారి తన సీటును వదలడు, మున్సిపాలిటీ నుండి కదలడు. ఎందుకో ఆయనకు మున్సిపాలిటీ మీద అంత మమకారం. తాను చెప్పిందే వేదం. వేసిందే శాసనం అనే విధంగా బాహుబలి సినిమాను తలపిస్తున్న ఆదేశాలు ఆ అధికారివి, ఎవరైనా నా మాట వినాల్సిందే. నేను ఎస్ అంటే ఎస్, నో అంటే నో అంటాడు. డిపిటేషన్ అయిపోయినా ఎందుకు పోవడం లేదు అని అంటే నాకు వరంగల్ నుంచి ఆర్‌డిఎంఎస్ అధికారులు అండదండలు ఉన్నాయని, నన్నెక్కడికి పంపించరని, కలెక్టర్, గిల్కర్ నై జాతే, నేనిక్కడే ఉంటాను, ఇక్కడే విధి నిర్వహణ చేస్తానంటూ హుకుం జారీ చేస్తాడు. అసలు మున్సిపాలిటీలో ఎలాంటి సెల్ఫ్‌ఎసెస్మెంట్ అయినా ఆయన కనికరం లేనిదే ముందుకు పోదు. ఎందుకంటే తాను చెప్పిందే వేదం అంటాడు కాబట్టి. తనకు నచ్చితే ఎలాంటి సెల్ఫ్ ఎసెస్మెంట్ అయినా ఓకే అంటాడు, నచ్చక పోతే ధృవపత్రాలు సరిగా లేవంటూ అంటాడు. ఎలాంటి క్రిటికల్ సమస్య అయినా తన వద్దకు వచ్చి కలిస్తే అయిపోతుందనే అంటాడు. అంటే ఆయన డిపిటేషన్ క్యాన్సిల్ అయినా కదలకుండా ఉండటానికి కారణం ఇదే అన్నమాట. సత్తుపల్లి నుండి డిపిటేషన్‌పై వచ్చిన ఆఅధికారి తన అధికారాన్ని నచ్చిన విధంగా ఉపయోగిస్తున్నాడు. డిపిటేషన్ అయిపోయిన తర్వాత ఎవరైనా అధికారులు జిల్లా కలెక్టర్‌ను కలిసి తన డిపిటేషన్ గురించి చెప్పి వేరే చోటికి బదిలీ చేయించుకుంటాడు. కాని వైరాలో డిపిటేషన్ అయిపోయిన అధికారి తాను ఎక్కడికి పోకుండా వైరా మున్సిపాలిటీని వదలకుండా తన సామ్రాజ్యాన్ని కొనసాగిస్తున్నాడు. ఇప్పటికైనా జిల్లా అధికారులు డిపిటేషన్ అయిపోయిన అధికారిపై దృష్టి సారించాలని ప్రజలు తెలుపుతున్నారు.

# జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి నున్నా

**వైరా, మార్చి15,(ప్రభాతవార్త):**

ప్రజాస్వామ్యం లౌకికతత్వం, సామాజిక న్యాయం, పరిరక్షణ కోసం జరుగుతున్న జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం కార్యకర్తల సమావేశం నున్నా మాట్లాడుతూ పార్టీ ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర మార్చి17న ప్రారంభమై మార్చి29 వరకు జరిగిందని తెలిపారు. 22న వైరా పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభకు కొణిజర్ల మండలం, వైరా పట్టణం, వైరా మండలం పరిసర గ్రామాల నుంచి ఇంటికో బండి ఇంటికో మనిషితో వైరా పట్టణంలో కదం తొక్కాలని, వైరా పట్టణ ఎర్రమయం కావాలని, అందుకు కార్యకర్తలు అందరూ సైనికుల్లాగా పనిచేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను జనచైతన్య యాత్ర ద్వారా ప్రజలకు వివరించి చైతన్యపరచాలని, రానున్న ఎన్నికల్లో బిజెపి కూటమిని ఓడించి తీరాలని, అందుకు సిపిఐ(ఎం)



పార్టీ సభ్యులు పూనుకోవాలని అన్నారు. తెలంగాణ గడ్డ పైన బిజెపి పార్టీని అడుగు పెట్టకుండా చేయాలని, అందుకు సిపిఐ(ఎం) కార్యకర్తలు, సానుభూతిపరులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాజోజు రమణ ,భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, బాణాల శ్రీనివాసరావు, కిలారి శ్రీనివాసరావు, వనమా చిన్నసత్యనారాయణ, పారుపల్లి కృష్ణారావు, బాణాల కృష్ణమాచారి, అమరనేని వెంకటేశ్వరరావు, ద్రోణాల నాగేశ్వరరావు, మేడా శరాబంధి, జిల్లెల బాలరెడ్డి, దొంతెబోయిన గంటమ్మ, షేక్ రెహానా, షేక్ మజీద్‌బీ, షేక్ ఫాతిమాబీ, సాయిబాబు, యేసు, గుత్తా వెంకటేశ్వర్లు, రామారావు, షేక్ సైదాబీ, యనమదినద రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### నిరంతరంగా ఉచిత అల్పాహారం

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు జిల్లా 320ఈ జిల్లాల్లో మీల్స్ ఆన్ వీల్స్ నిత్య ఉచిత అల్పాహారం నిరంతరంగా కొనసాగుతుందని సాకేత్‌కృష్ణ హాస్పిటల్ చైర్మన్ మైక్రో క్యాబినెట్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి తెలిపారు. 42వరోజు వైరా బస్టాండ్‌లో అల్పాహారం ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ జిల్లాలో నల్గొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, వైరాతదితర ప్రాంతాల్లో నిరంతరాయంగా ఆటంకం లేకుండా సాగుతుందన్నారు. ఇప్పటి వరకు దాదాపు 2లక్షల మందికి పైగా ఉచిత అల్పాహారం అందిస్తున్నారని తెలిపారు. నిరుపేదలకు అల్పాహారం అందించాలనే ఉద్దేశ్యంతో జిల్లా గవర్నర్ తీగల మోహన్‌రావు ఆధ్వర్యంలో కొనసాగుతుందన్నారు.




## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం



**కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 15**

ఇంటర్ పబ్లిక్ పరీక్షలు బుధవారం కారేపల్లిలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఒక్క నిముషం నిబంధనలకు అనుగుణంగా పరీక్షా కేంద్రాల్లోకి ఆలస్యంగా వస్తే అనుమతించమనే ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రం వద్ద తమ హాల్‌టిక్కెట్ నంబర్లు ఏ గదిలో ఉన్నాయో గేటు ముందే పరిశీలించుకున్నారు పరీక్ష రాయడానికి గంట ముందే వచ్చి విద్యార్థులు రహదారులపై నిరీక్షించారు. రెండు పరీక్షా కేంద్రాల్లో 1077 మంది విద్యార్థులు పరీక్షలకు రాయనుండగా మొదటి రోజు మొదటి సంవత్సర పరీక్షలకు 571 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి ఇతర సదుపాయాలు కల్పించినట్లు చీఫ్ సూపరింటెండెంట్ మోహన్ తెలిపారు.

## గుడి నిర్మాణానికి పొంగులేటి ఆర్థిక సహాయం



**కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 15**

సింగరేణి మండలం గంపెల్లగూడెం పంచాయతీలో సమ్మక్క-సారలమ్మ ఆలయ నిర్మాణ పనులకుబుధవారం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ. 15వేల ఆర్థిక సహాయాన్ని అందివ్వగా ఆయన అనుయాయులు కమిటి సభ్యులకు అందజేసారు. పంచాయతీలో పలువురు గుడి నిర్మాణానికి సంబంధించి సహకారం అందించాలని సింగరేణి మండల నాయకులు మాజీ ఎంపిని సంప్రదించగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి అనుచరులు ఇమ్మడి తిరుపతిరావు, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, మల్లెల నాగేశ్వరరావు, హనీఫ్, ఎస్‌కె బందెల్లి, భూక్యా సైదులు, బానోతు కిషన్ పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్షలు ప్రారంభం



**వైరా, మార్చి15,(ప్రభాతవార్త):**

వైరా లో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. టిఎస్ గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, 4 సెంటర్ లలో 850 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. మొదటి సంవత్సరం పరీక్షలకు పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు 8గంటలకు హాజరై పరీక్షా కేంద్రాల్లో రోల్ నెంబర్ చూసుకున్నారు. పరీక్షలు అయిపోయేంత వరకు 144 సెక్షన్‌లు అమలులో ఉంటుందని, పరీక్షా ఆ నిర్వహణ కేంద్రం అబ్జర్వర్ తెలిపారు.




# విజన్ కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్

**ప్రజల కోసం బాధ్యతతో బీఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వం పనిచేస్తుంది...**
**ప్రజా సంక్షేమం, అభివృద్ధితో పాటు కార్యకర్తలను ఆదుకునే గొప్ప పార్టీ బీఆర్ఎస్ పార్టీ**
**పిడమర్తి రవి దమ్ముంటే నా మీద పోటీ చేసి గెలవాలని సవాల్..**

## విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి, మార్చి 15, ప్రభాతవార్త

గొప్ప విజన్ కలిగిన నాయకుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధితో పాటు కార్యకర్తలను ఆదుకునే గొప్ప పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ప్రజల కోసం పార్టీ, ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే కార్యకర్తలను ఆదుకోవటం చేస్తున్నారని కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని ఆయన విమర్శించారు. ఇటీవల తనపై వ్యక్తిగత దూషణలు చేసిన నాయకులపై సండ్ర మండిపడ్డారు. జూదాలడే వారు, కోడి పందాలు ఆడేవారు, మద్యం షాప్‌లు నిర్వహించే వారు నా గురించి మాట్లాడే అర్హత లేదని ఘాటుగా విమర్శించారు. నిన్నటి వరకు సీఎం కేసీఆర్‌ను పొగిడిన వారు నేడు ఆయన్ను విమర్శించడం హాస్యా స్పదంగా ఉందన్నారు. ఇరిగేషన్ శాఖ బంధి అయిందని విమర్శించిన నాయకుడు నిన్నా



మొన్నటి వరకు అదే శాఖలో కాంట్రాక్టులు పొంది లబ్ది పొందినప్పుడు ఇరిగేషన్ శాఖ ఉందని తెలియదా అని ఎద్దేవా చేశారు. 2014, 2018 ఎన్నికలలో రెండు సార్లు సీఎం కేసీఆర్ టిక్కెట్ ఇచ్చినా గెలవడం చేతగాక ప్రజలతో ప్రజా సమస్యలు తీర్చలేక పారిపోయిన పిడమర్తి రవి దమ్ముంటే నాపై పోటీ చేయాలని సవాల్ విసిరారు. గత వారం పది రోజుల నుండి నాగార్జునసాగర్ కాలవ ద్వారా సక్రమంగా నీటిని అందించాల్సిన ఇరిగేషన్ అధికారులు సమన్వయ లోపంతో, సాంకేతిక కారణాలతో నీరు సరఫరా కాక పొలాలు ఎండిపోతున్న విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళగా ఇరిగేషన్ బృందాన్ని స్వయంగా పరిశీలించమని ఆదేశించడంతో తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాల్లో వరి సాగును స్వయంగా పరిశీలించి తగు చర్యలను తీసుకుని రైతులకు ఆయకట్టు శివారు భూములకు నీరందించే ఏర్పాట్లు జరుగుతున్నాయని, పనిచేసే ప్రభుత్వం అంటే టీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. అవకాశ వాద రాజకీయ నాయకుల పండుగలకు, పబ్బాలకు వచ్చే వారిలాగా వచ్చి ప్రజలను మభ్యపెడతారని, ప్రజలు, కార్యకర్తలు జాగ్రత్తతో ఉండాలని ఆయన సూచించారు. అలాగే గిరిజనులకు పోడు భూములకు పట్టాలిచ్చేందుకు సర్వం సిద్ధమైందని వాటిని త్వరలోనే గిరిజన సాగుదారులకు పాస్‌పుస్తకాలు అందజేస్తామని ఆయన వివరించారు. అటవీహక్కుల చట్టం కేంద్ర పరిధిలోనిది అయినా సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని పోడు సాగుదారులకు పట్టాలిచ్చే కార్యక్రమానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ సమావేశంలో సత్తుపల్లి మున్సిపాలిటి చైర్మన్ కూసంపూడి మహేష్, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, కల్లూరు ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, నీలాద్రి దేవస్థానం చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకటరావు, ఎంపిటిసి కనగాల సురేష్‌బాబు, సర్పంచ్ కనగాల జయలక్ష్మి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ కోదండ రామాలయం విగ్రహప్రతిష్ఠ

పెనుబల్లి, మార్చి 15, ప్రభాతవార్త

మండల పరిధిలోని యడ్ల బంజర్ గ్రామంలో శ్రీ కోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం బుధవారం కన్నుల పండువగా, అత్యంత వైభవోపతంగా జరిగింది. 60 అడుగుల గ్రానైట్‌తో తయారుచేసిన ధ్వజ స్థంభాన్ని మంగళవాయిద్యాల నడుమ, వేద పండితుల మంత్రోచ్ఛరణలతో ఘనంగా ప్రతిష్ఠించారు. గ్రామ ఆడబిడ్డలు నీళ్ళు, పాలు, పెరుగుతో ధ్వజ స్థంభానికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం వారు ఎమ్మెల్యే సండ్రను మర్యాద పూర్వకంగా ఆహ్వానించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, కల్లూరు ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, నీలాద్రి దేవస్థానం చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకటరావు, ఎంపిటిసి కనగాల సురేష్‌బాబు, సర్పంచ్ కనగాల జయలక్ష్మి, నాయకులు రామిశెట్టి



సుబ్బారావు, పెద్దబోయిన ప్రసాద్, రామిశెట్టి మనోహర్‌నాయుడు, గోపిశెట్టి రంగారావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, గోపిశెట్టి నరసింహారావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ నామా జన్మదిన వేడుకలు

సత్తుపల్లి, మార్చి 15, ప్రభాతవార్త:

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తన క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి నామా నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, డిసిసిబి చైర్మన్ చల్లగుళ్ల కృష్ణయ్య, ఆత్మ చైర్మన్ వనమావాసు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్ష,, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్‌లు షేక్.



చాంద్‌పాషా, గ్రాండ్ మౌలాలీ, అద్దంకి అనీల్, వీరపనేని రాధిక బాబి, మట్టా ప్రసాద్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ పండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, మార్చి 15, ప్రభాతవార్త:

వేంసూరు మండలం, లింగంపాలెం గ్రామానికి చెందిన వెల్ది సత్యనారాయణ ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటలో చికిత్స పొందడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆయనను పరామర్శించారు. ఈ సందదర్భంగా వైద్యానికి ఖర్చుల బిల్లలను తమ సిఫార్సు మేరకు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో మంజూరైన సిఎం సహాయనిధి కింద మంజూరైన రూ.4 లక్షల 40 వేల చెక్కును స్వయంగా సత్యనారాయణ స్వగృహానికి వెళ్లి అందజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు



ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలవెంకటరెడ్డి, మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## 17న జేవీఆర్ ఐటీఐలో జాబ్ మేళా

సత్తుపల్లి, మార్చి 15, ప్రభాతవార్త:

సత్తుపల్లి పట్టణంలోని జలగం వెంగళరావు ఐటిఐ కళాశాలలో 17న ఐటిఐ పాసైన ఎలక్ట్రిషియన్, పిట్టర్ మరియు మెకానిక్ డీజిల్ ట్రేడ్‌ల అభ్యర్థులకు వివిధ పరిశ్రమలలో అప్రం టీస్ ట్రైనింగ్ మరియు ఉద్యోగావకాశాలకోసం జాబ్ మేలా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బుధవారం పత్రికలకు తెలిపారు. జాబ్ మేళా జిల్లా కన్వీనర్ ఏ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించే ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ కంపెనీ హెచ్‌ఆర్‌లు, లోకల్ కంపెనీ హెచ్‌ఆర్‌లు, కళాశాల యాజమాన్యం పాల్గొంటుందని తెలిపారు. ఐటిఐ పాసైన అభ్యర్థులు విద్యార్హత ధృవీకరణ పత్రాలతో జాబ్ మేళాకు రావాలని కోరారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర



పెనుబల్లి, మార్చి 15, ప్రభాతవార్త

మండల పరిధిలోని కొత్తలంకపల్లి, లంకపల్లి, గంగదేవిపాడు తదితర గ్రామాలలో పేదింటి ఆడబిడ్డలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి పథకం లబ్దిదారులకు బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చెక్కులను పంపిణీ చేశారు. అలాగే తన సొంత ఖర్చుతో కళ్యాణలక్ష్మి పొందిన ప్రతి ఆడబిడ్డకు బహుమానంగా చీరను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, కల్లూరు ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, నీలాద్రి దేవస్థానం చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకటరావు, ఎంపిటిసి కనగాల సురేష్‌బాబు, సర్పంచ్ కనగాల జయలక్ష్మి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతనకల్‌లో "ప్రజల వద్దకు ఆర్టిసి"

తల్లాడ, మార్చి 15, ప్రభాతవార్త



మండల పరిధిలోని నూతనకల్ గ్రామపంచాయితీలో బుధవారం ప్రజల వద్దకు ఆర్టిసి కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ తూము శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఆర్టిసి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సురక్షిత ప్రయాణానికి ఆర్టిసిను ఆదరించాలని కోరారు. ఆర్టిసి సంస్థ ప్రజలకు అనేక రాయితీలకు అందిస్తుందన్నారు. శిక్షణ కలిగిన డ్రైవర్లు ఉండటం వలన ఆర్టిసిలో సురక్షిత ప్రయాణం సాధ్యమని తెలిపారు. అనంతరం దివ్యాంగులకు రాయితీతో కూడిన బస్‌పాస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి ఎస్‌కె. ఇజాజ్, వైరా మార్కెట్ కమిటి డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, హైస్కూల్ హెడ్ మాస్టర్ వడ్డే వెంకటేశ్వరరావు, ఆర్టిసి సిబ్బంది కిన్నెర ఆనందరావు, కంచి శాంసన్, మేడి ప్రవీణ్, బలవంతపు నాగరాజు, కె. రాములమ్మ, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నామా జన్మదిన వేడుకలు





తల్లాడ, మార్చి 15, ప్రభాతవార్త

బీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు కేక్ కట్ చేయగా, ఢిల్లీలో నామా నాగేశ్వరరావు గృహంలో తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీను శుభాకాంక్షలు తెలిపారు. కలిసొచ్చే వారికి నడిసొచ్చే కొడుకు పుడతాడన్న చందంగా టీఆర్ఎస్ ఎంపిటిసి, ఎంపిపిలకు ఈ నాలుగేళ్ళ కాలంలో ఎమ్మెల్సి ఎన్నికల పుణ్యమా అని విహార యాత్రలు చేయాల్సి వచ్చింది. ఏడాది క్రితం ఎమ్మెల్సి ఎన్నికల సమయంలో గోవాలో పది రోజుల పాటు షికార్లు చేయగా, వారం రోజుల క్రితం ఎంపి నామా నాగేశ్వరరావు ఎంపిపిలను ఢిల్లీ పర్యటనకు ఆహ్వానించటం విశేషం. మండల పరిధిలో జరిగిన కార్యక్రమంలో మూకర ప్రసాద్, బద్దం కోటిరెడ్డి, చల్లా నాగులు, షేక్ ఈసుబ్, దూపాటి నరేష్‌రాజు, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, సర్పంచ్‌లు జొన్నలగడ్డ కిరణ్, ఓబుల సీతారామిరెడ్డి, కోసూరి వెంకట నరసింహారావు, వరపర్ల ఉమా ఉదయ్, కేతినేని చలపతి, ముప్వా మురళీధరరావు, సంగసాని శ్రీను, వనిగండ్ల అశోక్, వజ్రాల రామిరెడ్డి, మోదుగు ఆశీర్వాదం, ముత్తారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన గిరిజన బీసీ రైతులను ఆదుకోవాలి



**తిరుమలాయపాలెం, మార్చి 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మహ్మదాపురం 189 సర్వే నెంబర్లలో భూములు కోల్పోయిన చంద్రు తండాకు చెంది గిరిజన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయెల్ అన్నారు. భూమిని కోల్పోయిన రైతులు రిలే నిరాహార దీక్ష చేపట్టగా బుధవారం వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ మాట్లాడుతూ.. మహ్మదాపురం సర్వే నెంబర్ 189లో సుమారు 50 సంవత్సరాల కాలం నుండి పేద, గిరిజన బీసీ రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. అటువంటి భూమిలో తెలంగాణ ప్రభుత్వం గురుకుల సంక్షేమ హాస్టళ్ళు నిర్మించడంతో కొంతమంది రైతులు భూములు కోల్పోయారన్నారు. 2018లో అప్పటి తహశీల్దార్ కృష్ణవేణి పట్టా బుక్కులు జారీ చేయగా వారికి రైతుబంధు డబ్బులు సైతం జమ అవుతున్నాయని, రెవెన్యూ అధికారులు వెంటనే సర్వేచేసి వారికి భూమికి కేటాయించాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపినవారిలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు భజా సత్యనారాయణ, బాలు నాయక్, బోడ నరేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా నామా జన్మదిన వేడుకలు



**ముదిగొండ,మార్చి 15, ప్రభాతవార్త :** మండల పరిధిలోని న్యాలక్ష్మీపురం గ్రామంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, కళాశాలలో ఎంపీటీసీ కిరణ్, మాధవిల అధ్వర్యంలో బుధవారం కేక్ కట్ చేసి 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు, పెన్నులు, జామెంట్రీ బాక్స్‌లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కిరణ్ మాధవి, భారత రాష్ట్ర సమితి మండల ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు గౌడ్, మండల ప్రచార కార్యదర్శి మోరం పాపారావు, వార్డు మెంబర్ గడ్డం వెంకటరమణ, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఇందిరల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎంపీటీసీ కిరణ్‌మాధవి మాట్లాడుతూ.... విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని తమ భవిష్యత్ లక్ష్యాల కోసం చదవాలని సూచించారు. బాల్య దశలోనే విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని దృఢ సంకల్పం పట్టుదలతో విజయతీరాలను చేరే వరకు నిర్విరామం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎండీ సఫీయ, జి సుజాత, జి రజనీ, షేక్ శంషాద్, నామా సేవా సమితి సభ్యులు పాల్వంచ అనిల్, సలాం పాల్గొన్నారు.

# పీహెచ్‌సీని సందర్శించిన ప్రోగ్రాం ఆఫీసర్



**కామేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :** కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పీవోఎంసీహెచ్ డాక్టర్ బెజవాడ సైదులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యశాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, రోగులకు అందజేస్తున్న వైద్య సేవలను డాక్టర్ నెల్లూరి చందనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బందితో గృహ సందర్శన చేసి గర్భిణీల ఆరోగ్యం, తీసుకుంటున్న ఆరోగ్య జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని, బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని కోరారు. ఐఎఫ్ఏ మాత్రల వినియోగాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రమణ, ఉష, ఆశా కార్యకర్త నీల తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే డోర్నకల్ నియోజకవర్గం

## - పరిపాలన అంతా మరిపెడ నుండే-నూతన మున్సిపాలిటీపై దృష్టిపెట్టేదెప్పుడు




**డోర్నకల్,మార్చి15,ప్రభాతవార్త:** ఒకప్పుడు దక్షిణమధ్య రైల్వేకు జంక్షన్‌గా ఉన్న డోర్నకల్ అంతేకాకుండా నియోజకవర్గంగా, ఇటీవల మున్సిపాలిటీగా ఏర్పడి సుమారు 5సంవత్సరాలు కావోస్తున్నా పట్టణ ప్రజలకు అభివృద్ధి మాత్రం అంతంత మాత్రంగానే చేపడుతున్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రతి మున్సిపాలిటీ అభివృద్ధికి 25నుండి50కోట్లు మంజూరు చేసిన విషయం విదితమే. ఆ ప్రకటన చేసి నెలలు గడుస్తున్నా నిధులు మంజూరైనప్పటికీ డోర్నకల్ మున్సిపాలిటీని పాలకమండలి అభివృద్ధికి ఖర్చుచేయడంలో కొంత నిర్లక్ష్యాన్ని వ్యవహరిస్తుందనే విమర్శలు సొంత పాలకమండలి సభ్యులతోపాటు సామాన్య ప్రజల నుండి వస్తున్నాయి. అలాగే రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు 20కోట్లు మంజూరు చేయగా కూరగాయాల మార్కెట్, సీసీరోడ్లు, సైడ్‌కాల్వలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి పనులు అలాగే ఉన్నాయని మున్సిపాలిటీగా ఏర్పడితే అభివృద్ధి జరుగుతుందని చెప్పిన ప్రజాప్రతినిధులు మున్సిపాలిటి అయినాకూడా నిధులు మంజూరైనప్పటికీ అభివృద్ధి మాత్రం కనబడడం లేదని ఆరోపిస్తున్నారు. కనీసం బస్సు సౌకర్యంతో పాటు రహదారుల వెడల్పు నిర్మాణం, అనేక సమస్యలు ఉన్నాయని, నియోజకవర్గ కేంద్రంలో జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని గత అనేక సంవత్సరాల నుండి డిమాండ్‌లు ఉన్నాయి. అయినప్పటికీ ఏ ఒక్క పనిని కూడా పూర్తికాకపోవడం పేరుకే డోర్నకల్ నియోజకవర్గం అని పరిపాలన అంతా మరిపెడ నుండే ప్రజాప్రతినిధులు కొనసాగిస్తున్నారని ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా డోర్నకల్ అభివృద్ధిపై దృష్టిపెట్టి పనులు పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు:కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్,మార్చి15,ప్రభాతవార్త:** ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె.శశాంక హెచ్చరించారు. బుధవారం ఐడిఒసిలోని కలెక్టర్ చాంబర్‌లో ప్రభుత్వ భూముల పరిరక్షణపై జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్, అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, అటవీశాఖ అధికారి రవికిరణ్‌లతో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని గాయత్రిగుట్ట, స్నిగల్‌కాలనీ, హస్తినాపురం, విలాంగుల కాలనీ, నందిని నగర్ తదితర ప్రాంతాలలో మున్సిపల్ రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సమన్వయ బృందాలుగా ఏర్పడి దాడులను నిర్వహించాలన్నారు. పదిరోజుల్లో భూములను స్వాదీనం చేసుకొని ఆయా ప్రాంతాలవారిగా సర్వేనెంబర్లతో నివేదికలను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గతంలో ఆక్రమించిన వారి వివరాలు కూడా ఇవ్వాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ఫొటోలు తీయాలని తగిన ఆధారాలు సేకరించి కేసులు నమోదు చేయాలన్నారు. భూముల పరిరక్షణ కొరకు ట్రేంచ్ కొట్టించాలని, స్థలం చుట్టూ బార్డర్‌గా మొక్కలను నాటించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీవో కొమురయ్య, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, తహశీల్దారు నాగభవాని, సీఐ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:** ప్రభుత్వ కళాశాలలో చదివే పేద విద్యార్థులను వివిద పోటీ పరీక్షల కోసం సన్నద్ధమయ్యే విధంగా నిపుణుల చేత ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను వివిద పోటీ పరీక్షల నిమిత్తం ఈ నెల 13వ తేదీ నుంచి మూడు రోజుల పాటు 21వ శతాబ్దపు నైపుణ్యాలు అనే అంశంపై టాస్ ఆధ్వర్యంలో శిక్షకులు ఆంటోని డిసౌజ అందిస్తున్న శిక్షణ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ శిక్షణ పొందిన విద్యార్థులు పోటి పరీక్షలలో విజేతలై ఉద్యోగావకాశాలు పొందాలని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా శిక్షకులు ఆంటోని డిసౌజను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. టాస్క్ సమన్వయకర్త ఎన్.మాధవి, కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, అధ్యాపకులు సిహెచ్ శ్రీనివాస్, వివి జానకిరామయ్య, కే.శ్రీనివాస్, ఎస్ఎం రఫీ, డాక్టర్ ఆర్.వెంకట్రాజం, బి.కోటేశ్వరరావు, కే.వాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# భట్టి పాదయాత్ర విజయవంతం కోరుతూ ప్రత్యేక పూజలు



**నేలకొండపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:** సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క ఈ నెల 16వ తేదీ నుంచి చేపట్టనున్న హథ్ సే హథ్ జోడో పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ ఆధ్వర్యంలో కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు బుధవారం నేలకొండపల్లి లోని శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు పాలడుగు అప్పారావు, రుషికేశ్, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, తుళ్ళూరి కోటయ్య, సోడెపొంగు వెంకన్న, యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, యాతాకుల శ్రీనాథ్, వీరబాబు, పెద్దపాక ముత్తయ్య, కాసాని వెంకటేష్, వినోద్, దిలీప్, రాముడు, ఉపేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు







**- 9934 మంది హాజరు, 827 మంది గైర్హాజరు**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 15 - ప్రభాతవార్త:**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష సమయం ఉండటంతో విద్యార్థులందరూ గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సిబ్బంది విద్యార్థులను పరిశీలన చేసి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి తీసుకెళ్లకుండా చర్యలు తీసుకున్నారు. శానిటైజర్లు రాసి మాస్కులు ధరించేలా చూశారు. మొత్తం 35 కేంద్రాలను ఏర్పాటు చేశారు. జనరల్‌లో 8292 మంది, ఒకేషనల్‌లో 2469 మంది కలిపి మొత్తం 10,761 మంది పరీక్ష రాయాల్సి ఉండగా జనరల్‌లో 7852 మంది, ఒకేషనల్‌లో 2082 మంది హాజరయ్యారు. జనరల్‌లో 440 మంది, ఒకేషనల్‌లో 381 మంది కలిపి మొత్తం 827 గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.

# కఠినంగా మారిన 1నిముషం నిబంధన

**-పరిక్షకు దూరమైన విద్యార్థిని**

**-మధిరలో తొలిరోజు ఇంటర్ పరిక్ష ప్రశాంతం**



**మధిర, మార్చి15ప్రభాతవార్త**

ఇంటర్ బోర్డ్ ఇచ్చిన ఆదేశాలకు అనుగునంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీనిధిజూనియర్ కళాశాల, సుశీలజూనియర్ కళాశాల సెంటర్లలో 1నిముషం ఆలస్యం నిబంధనను కఠినంగా అమలుచేసారు. గ్రామీణ నేపథ్యం కలిగిన మధిర ప్రాంతంలో ఈనిబంధనతో శ్రీనిధి జూనియర్ కళాశాలలో పరిక్ష రాసేందుకు ఆలస్యంగా వచ్చిందన్న కారణంతో సెంటర్ సిఎస్ చంద్రకళ విద్యార్థినీని పరిక్షకు అనుమతించకపోవడం చర్చనీయాంశంగా మారింది. సదరు విద్యార్థినీ సెంటర్‌కు నిర్ణీతసమయానికి చేరుకున్నప్పటికీ తాను తెచ్చుకున్న పెన్ను ప్రయాణంలో పడిపోవడంతో కొత్తపెన్నును కొనుగోలు చేసేందుకు వెళ్లింది. వాస్తవానికి సెంటర్‌కు సమీపంలోనే బుక్‌స్టాల్ ఉన్నప్పటికీ నిబంధనల మేరకు జెరాక్స్ సెంటర్‌లు మూసివేయాలి ఆదేశించడంతో కొంతదూరంలో ఉన్న దుకాణానికి వెళ్ళి తిరిగివచ్చేసరికి గేట్‌వద్దనున్న సిబ్బంది, సిఎస్ ఆలస్యం అయిందన్న కారణంతో పరిక్షకు అనుమతించలేదని, పరిక్షకు అనుమతించకపోవడంతో ఆవేదనకు గురైన విద్యార్థినీ అక్కడినుండి వెళ్ళిపోయినట్లు తెలిసింది. ఈవిషయమై సిఎస్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా, సదరు విద్యార్థినీ 9ని.షాలు ఆలస్యంగా వచ్చిందని, ఈకారణంగానే తిరిగి పంపడం జరిగిందని చెప్పడం గమనార్హం. అయితే ఈవిద్యార్థినీ కంటే ముందు వచ్చిన మరో విద్యార్థినీని సిబ్బంది అనుమతించినట్లు తెలిసింది. ఏదిఏమయినా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పరిక్షలకు హాజరవుతున్న ప్రాంతాలలో సరైన రవాణా సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వలన పరిక్షాకేంద్రాలకు నిర్ణీత సమయంలో చేరుకోవడంలో సమస్యలు తలెత్తే పరిస్థితులు మెండుగా ఉంటాయనేది అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉంది. పోటీపరిక్షలలో అమలుచేయాల్సిన నిబంధనలు ఇంటర్ విద్యార్థులపై బలవంతంగా ప్రయోగాత్మకంగా అమలుచేయడం వలన చిన్నవయస్సు కలిగిన విద్యార్థులకు శాపంగా మారిందనే చెప్పవచ్చు. విద్యార్డులపై పరోక్షంగా ప్రభావం చూపే 1ని.నిబంధనను ఉపసంహరించుకోవాలని విద్యార్ది సంఘాలు, విద్యార్డుల తల్లితండ్రులు కోరుతున్నారు.

**తొలిరోజు ప్రశాంతంగా పరిక్ష :**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ప్రారంభమైన ఇంటర్‌మీడియట్ పరిక్షలలో బాగంగా మధిర మండలకేంద్రంలోని సెంటర్లలలో నిర్వహించిన ప్రధమ సం.వత్సర సాంస్కృతికం పరిక్ష ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని ప్రభుత్వజూ.కళాశాలలో కేటాయించిన 249విద్యార్థులకు గాను238 మంది హాజరయ్యారు. శ్రీనిధికళాశాలలో 246కుగాను230మంది హాజరయ్యారు. సుశీల కళాశాలలో 351మందికి.గాను 342.మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈమేరకు ఆయా సెంటర్ల సిఎస్‌లు జయదాసు, చంద్రకళ, దస్తగిరిలు తెలిపారు.



## బీసీ గురుకుల పాఠశాలకు స్థల పరిశీలన చేసిన విప్ రేగా

**పినపాక ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామంలో ప్రభుత్వ బీసీ బాలుర గురుకుల పాఠశాల నూతన భవనం కోసం సుమారు 10 ఎకరాల స్తలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం పరిశీలించారు. పర్యటనలో సందర్భంగా స్థానిక రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనతోపాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఫ్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ చేయూతతో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థుల కోసం బాలుర, బాలికల, గురుకులాలు, రెసిడెన్షియల్ కళాశాలలు, మోడల్ స్కూల్‌లను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యతోపాటు వసతి సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష ఉపాధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి, పోలిశెట్టి సత్తిబాబు, స్థానిక సర్పంచుల, ఎంపిటీసీలు, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పిఎసిఎస్ అధ్యక్ష ఉపాధ్యక్షులు రవిశేఖర్ వర్మ, బత్తుల వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొలేటి భవాని శంకర్, మాజీ వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు, బుల్లిబాబు, సత్తిరెడ్డి, కొండేరు రాము, స్థానిక తహసిల్దార్ సిహెచ్. ప్రసాద్, సర్వేయర్ నరేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడి నర్సయ్య బయోపిక్ సినిమాని ప్రారంభిస్తాం

**కాచనపల్లి అమరవీరుల స్థూపం వద్ద ఘణంగా నివాళ్ళు**



**గుండాల, మార్చి 15 ప్రభాతవార్త :**

గత రెండు సంవత్సరాలుగా ఇల్లెందు మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య బయోపిక్ సినిమాని నిర్మిస్తామన్న ప్రచారానికి తెరపడింది. మండల కేంద్రంలోని కాచనపల్లి గ్రామాన్ని సందర్శించి అమరవీరుల స్థూపంవద్ద చిత్ర యూనిట్ బుధవారం ఘణంగా నివాళ్ళు అర్పించారు. ఇక్కడి నుండే గుమ్మడి నర్సయ్య బయోపిక్ సినిమాకు తొలి అడుగు పడిందని రాష్ట్రం, దేశం గర్వించే విధంగా తీస్తామని సినిమా డైరెక్టర్ పరమేశ్, ప్రొడ్యూసర్ రాకేశ్, మ్యూజిక్ డైరెక్టర్ చెరణ్ అర్జున్‌లు అన్నారు. ఇల్లెందు నియోజకవర్గానికి 5 పర్యాయాలు వాసన సభునిగా ఎన్నికై ఈ ప్రాంత అబివృద్ధికి పాటుపడ్డాడని తన నీతి నిజాయితీని రాష్ట్రం, దేశ ప్రజలందరికి అర్ధమయ్యే విధంగా తన జీవిత చెరిత్రను సినిమా రూపంలో చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. నేడు రాజకీయంలో చిన్న స్థా నుండి పెద్ద స్థాయి వరకు ఉన్న వ్యక్తులు అక్రమాలకు పాల్పడుతూ అక్రమార్జనే లక్ష్యంగా పనిచేస్తున్నారని దాదాపు 25 సంవత్సరాలు ఎంఎల్‌ఏగా పనిచేసి సైకిల్, ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణం చేసి పలువురికి ఆదర్షంగా నిలిచాడన్నారు. చిత్ర యూనిట్ బృందానికి ప్రజాపంద పార్టీ శ్రేణులు గుమ్మడి నర్సయ్య, చంద్ర అరుణ చిన్న చంద్రన్న ఆధ్వర్యంలో ఘణంగా స్వాగతం పలికారు. పార్టీ జెండాను ఎగరవేసి అమరులకు నివాళ్ళు అర్పించారు. అరుణోదయ కళాకారులచే కళా ప్రదర్షనలు నిర్వంచారు. ఈ కార్యక్రమంలో కెమరామెన్ అఖిల్, రైటర్ విశ్వన్ బొర్ర వెంకన్న, బోసు, డి ప్రసాద్, ఈసం శంకర్, కొమరం శాంతయ్య, ఈసం చెంద్రయ్య, కాంపాటి పృద్వి, బిచ్చ, ఎనగంటి గణేశ్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.